www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 36 శనివారం, జూన్ 20, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## - నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు






- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 19 :** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని మిగతా2లో...

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్



**హైదరాబాద్,జూన్ 19 :** హైదరా బాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. హైదరాబా ద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూ తనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాల యం శుక్రవారం ప్రత్యేక పూజా మిగతా2లో...

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

- ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు
- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 19 :** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో మిగతా2లో...

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

- నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
- బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
- టిఆర్‌ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



2లో

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే
- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూన్ 19 :** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణ యం తీసుకు ందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికా న్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరా బాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 మిగతా2లో...

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

- స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత
- స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్ 19 :** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శు క్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం మిగతా2లో...



# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
- రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

**సిద్దిపేట,జూన్ 19 :** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వ మని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసి ందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష మిగతా2లో...

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 19 :** రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని మిగతా2లో...

## పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్ల÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించను న్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**పెద్దపల్లి,జూన్ 19 :**బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిం దని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుం టున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

(మొదటి పేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

◆ఫ్రీ ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు ధన్యవాదాలు

◆విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన

◆విద్యాబోధన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలతో నేడు ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి








**లక్ష్మీదేవిపేట ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 19 ( పీపుల్స్ న్యూస్ )** ప్రయివేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచితంగా నోట్ బుక్స్, ఏకారుప దుస్తులు అందించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ అన్నారు శుక్రవారం వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు , కల్పించి, విద్యార్థిని విద్యార్థులకు చక్కటి, ఆహ్లాదకర వాతావరణంలో, ఒత్తిడి లేని విద్యను, విద్యార్థులకు అందజేస్తుందని , అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలనే చదవాలని , విద్యార్థులు మంచిర్యాంకులు సాధించడానికి ఉపాధ్యాయుల సాహయ ,సహకారాలు ఉంటాయని , ఇంతటి చక్కటి అవకాశాన్ని విద్యార్థిని , విద్యార్థులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు . నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే నోట్ బుక్స్ కూడా పం పిణీ చేశారని గుర్తు చేశారుతల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నాణ్య తతో కూడిన ఉచిత విద్యను గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు వారికి అందేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు బాగా ఆలోచించి మన పాఠశాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కోరారు. మన గ్రామంలో ఉన్న పిల్లలందరినీ మన ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి పాఠశాల బలోపేతానికి సహకారం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులను వేడుకుంటున్నట్లు తెలిపారు అనంతరం స్కూల్ ఆవరణం లో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటిన సర్పంచ్ వంశావతి రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జాటోత్ హన్మంత్ గ్రామ కార్యదర్శి నాగరాజు. ఉప సర్పంచ్ కొండా తిరుపతి ఉభయ పాఠశాల ల ప్రధానోపాధ్యాలు బండి సురేష్ వారి స్టాఫ్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్. మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్ రంగిశెట్టి రవి. కారుపోతుల యాదగిరి తో పాటు మాజీ సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ ప్రముఖులు ఉన్నారు

# పార్ట్‌టైమ్ ఉద్యోగం ఆశ చూపించి రూ.5.47 లక్షల సైబర్ మోసం

## - ఇన్‌స్టాగ్రామ్ ప్రకటన నమ్మి మహిళ బలి

**బాలానగర్ జూన్ 20 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ఓ మహిళను నమ్మించి సైబర్ నేరగాళ్లు రూ.5.47 లక్షలకు పైగా కాజేసిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. సోషల్ మీడియాలో కనిపించే ఉద్యోగ ప్రకటనలను నమ్మితే ఎంతటి ప్రమాదం పొంచి ఉంటుందో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. బాలానగర్ పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డినగర్‌కు చెందిన పి. దుర్గ అనే మహిళ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తోంది. ఈ నెల 9న ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తుండగా పార్ట్‌టైమ్ ఉద్యోగానికి సంబంధించిన ఒక ప్రకటన కనిపించింది. అదనపు ఆదాయం వస్తుందనే ఆశతో ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్న విధంగా దరఖాస్తు చేసింది. దరఖాస్తు చేసిన కొద్ది సేపటికే వాట్సాప్ ద్వారా పలువురు వ్యక్తులు ఆమెను సంప్రదించారు. తాము ఆన్‌లైన్ టాస్కలు ఇస్తామని, వాటిని పూర్తి చేస్తే మంచి పారితోషికం లభిస్తుందని, తర్వాత శాశ్వత ఉద్యోగ అవకాశమూ ఉంటుందని నమ్మించారు. ప్రారంభంలో కొన్ని చిన్న మొత్తాలు ఆమె ఖాతాలో జమ చేసి తమపై నమ్మకం కలిగించారు. అనంతరం ట్రేడింగ్ ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని ఆశ చూపారు. మొదట కొంత డబ్బు తిరిగి రావడంతో వారి మాటలు నిజమని భావించిన దుర్గ, వారు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు పలుమార్లు నగదు బదిలీ చేసింది. ఇలా విడతల వారీగా మొత్తం రూ.5,47,517లను సైబర్ నేరగాళ్ల ఖాతాల్లో జమ చేసింది. కొంతకాలం తర్వాత లాభాలు, ఉద్యోగం గురించి అడగగా నిందితులు స్పందించడం మానేశారు. ఫోన్ నంబర్లు కూడా అందుబాటులో లేక పోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రజలకు పోలీసుల హెచ్చరిక సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికల ద్వారా వచ్చే పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ట్రేడింగ్ ఆఫర్లు, అధిక లాభాల హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఉద్యోగం లేదా పెట్టుబడి పేరుతో ముందస్తు నగదు చెల్లించాలని కోరితే వెంటనే అనుమానించాలని, మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా అధికారిక సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# ప్రతి మాదిగ, ఉపకులాల, పల్లెలో విద్యాభ్యసన అక్షరాస్యతపై చైతన్య సదస్సులు.

## - వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి.





**వరంగల్ /నర్సంపేట /ఖమ్మం /జూన్19/(పీపుల్స్ న్యూస్)** ప్రతి మాదిగ వాడల్లో,మాదిగ బస్తీల్లో, ఉపకులాల పల్లెలో, అక్షరాభ్యాసేత విద్య అభ్యసనపై చైతన్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు నేడు వరంగల్ జిల్లా నర్సంపేట మండల పరిధిలోని నకినపల్లి మహేశ్వరం గ్రామాలలో విద్యాభ్యాసన అక్షరాస్యతపై బారపాక నవీన్ మాదిగ అధ్యక్షతన జరిగిన చైతన్య సదస్సులో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగౌరవంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని విధాల మనిషి ఎదగాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని అక్షరాస్యత విద్యాభ్యసన ఇందుకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందని ఆయన తెలియజేసినారు దేశంలో 30 సంవత్సరాలుగా పైబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు పోరాడి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ పలాలను ఈ తరాల భవిష్యత్తులో రాబోయే తరాల మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు ద అందిపుచ్చుకోవాలంటే అందుకు ఏకైక మార్గం చదువు ఒక్కటేనని దీనిని గమనించి మాదిగ విద్యార్థిని విద్యార్థుల మరియు మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలపై వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బడికి సక్రమంగా పోయే విధంగా చూడాలని అదేవిధంగా బడి మధ్యలో మానేసిన పిల్లలను గాని మధ్యలో చదువుల ను ఆపిన పిల్లలను గాని వారు మరల ప్రోత్సహించి బడిబాట పట్టే విధంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన కోరినారు ఎస్సీ వర్గీకరణ సాధననే అంశం సామాన్యమైనది కాదని ఆషామాషీగా ఆ వర్గీకరణ సాధన సాధ్యం కాలేదని ఎంతోమంది మాదిగ యువతీ యువకులు ఉద్యమకారుల ప్రాణ త్యాగాలు చేసి జైలపాలై అనేక పోరాటాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద అలుపెరగని ఉద్యమాలు నిర్వహించటం కారణంగానే ఈ వర్గీకరణ చట్టబద్ధత సాధన అనేది సాధ్యమైందని అటువంటి వర్గీకరణ సాధన ఫలాలను మాదిగ విద్యార్థిని విద్యార్థులు ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు గమనించి వాటి ఫలాలను అందుకోవటంలో చదువులను కొనసాగించి ఆ ఫలాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరినారు ఈ గ్రామాల్లో జరిగిన చైతన్య సదస్సులలో మాదిగ విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ, మరియు సుద్దాల రాజు మాదిగ, మంద బిక్షపతి, మంద అశోక్,నల్లబెల్లి నివాస్, బారపాక సునీల్, వారపాక సురేష్,పారపాక మహేష్, నల్లవెల్లి బసక్, జన్ను రాజేష్, మంద విజయ్, బారపాక సలేష్,రాజు, నామిండ్ల సాంబయ్య, మంద రాజేష్, వారపాక దావీదు, నామిండ్ల అజయ్, బారపాక సుధాకర్ మాదిగలు, పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో 200 - మొత్తంగా 400 - మరోసారి పెరగనున్న జీహెచ్ఎంసీ డివిజన్లు!



**హైదరాబాద్** ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని మూడు కార్పొరేషన్లలో మరోసారి డివిజన్ల పునర్విభజన (డీలిమిటేషన్)కు రంగం సిద్ధమైంది. గతంలో ఉన్న హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)లో ఓఆర్ఆర్ పరిధిలోని 27 నగరపాలక, పురపాలక సంస్థలను కలిపి మార్చి నెలలో మూడు కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మార్పులు, చేర్పుల అనంతరం ఏర్పడిన జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)ల పరిధిలో మరోసారి డివిజన్ల పునర్విభజన చేశాకే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబంధించి మున్సిపల్ అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది.జనాభా – ఓటర్ల ఆధారంగా డివిజన్లు : తొలుత జీహెచ్ఎంసీకి మాత్రమే ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. జీహెచ్ఎంసీ పాలక వర్గం గడువు ఫిబ్రవరితో ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ప్రత్యేకాధికారి జయేశ్ రంజన్ పాలనలో ఉంది. పాలక వర్గం గడువు ముగిశాక అర్బన్ కోర్ రీజియన్ పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను జీహెచ్ఎంసీలో విలీనం చేసి సరికొత్తగా మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. మూడింటిలో కలిపి ప్రస్తుతం ఉన్న డివిజన్ల సంఖ్య (300)ను మరో వంద పెంచేందుకు కసరత్తు ప్రారంభమైంది. జనాభా, ఓటర్ల సంఖ్య, భౌగోళిక విస్తీర్ణం ప్రాతిపదికన విభజించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.మొత్తం 400కు చేరనున్న డివిజన్లు : జీహెచ్ఎంసీ పరిధిలో గతంలో 150 డివిజన్లు ఉంటే వాటిని 300కు పెంచి మూడు కార్పొరేషన్లగా పునర్విభజించారు. ఇప్పుడు వీటికి అదనంగా మరో వంద డివిజన్లను పెంచనున్నారు. మొత్తంగా మూడు కార్పొరేషన్లలో కలిపి 400 మంది కార్పొరేటర్లుగా ఎన్నికవడం ఖాయంగా కనిపిస్తోంది.ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 డివిజన్లుండగా వీటిని 200కు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో చార్మినార్, మలక్‌పేట, బహదూర్‌పురా, గోషామహల్, ఖైరతాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట, యాకుత్‌పురా, కార్వాన్, నాంపల్లి, సికింద్రాబాద్ పూర్తిగా ఉన్నాయి. రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలోని కొంత ప్రాంతం పాక్షికంగా ఉంది.పెద్ద ఎత్తున ప్రచారం : పాతబస్తీ నియోజకవర్గాలు కాకుండా బయటి ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాల్లో మరిన్ని డివిజన్లను కలిపి కొత్త డివిజన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 200 డివిజన్లలో 101 గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తే మేయర్ పీఠంపై ఆసీనులవుతారు. దీన్ని పరిగణలోకి తీసుకుని డివిజన్ల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 76 డివిజన్లు ఉన్నాయి. వీటి సంఖ్యను వందకు పెంచనున్నారు. జనాభా ప్రాతిపదికన సైబరాబాద్‌లో జన సాంద్రత చాలా ఎక్కువ. దీంతో ఇక్కడ మరో 24 డివిజన్ల ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 74 డివిజన్లు ఉండగా, మరో 26 కలిపి పెంచనున్నారు.నవంబర్?లోగా ఎన్నికలు ఎత్తున ప్రచారం 74 డివిజన్లు ఉండగా, మరో 26 కలిపి పెంచనున్నారు.నవంబర్?లోగా ఎన్నికలు ఎత్తున ప్రచారం : పాతబస్తీ నియోజకవర్గాలు కాకుండా బయటి ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాల్లో మరిన్ని డివిజన్లను కలిపి కొత్త డివిజన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 200 డివిజన్లలో 101 గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తే మేయర్ పీఠంపై ఆసీనులవుతారు. దీన్ని పరిగణలోకి తీసుకుని డివిజన్ల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 76 డివిజన్లు ఉన్నాయి. వీటి సంఖ్యను వందకు పెంచనున్నారు. జనాభా ప్రాతిపదికన సైబరాబాద్‌లో జన సాంద్రత చాలా ఎక్కువ. దీంతో ఇక్కడ : ఈ ఏడాదిలోనే మూడు కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాలని సర్కారు భావిస్తోంది. తొలుత జీహెచ్ఎంసీకి నిర్వహించాక సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకుండా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉన్న వాటితో కలిపి జీహెచ్ఎంసీకి ఎన్నికలు నిర్వహిస్తారని చెబుతున్నారు. కొత్త కార్పొరేషన్లు ఇంకా ఎన్నికల కోసం సన్నద్ధం కాలేదనే కారణం చూపనున్నట్లు సమాచారం.

# 21 ఏళ్లుగా పూర్తి కాని 'జగన్నాథ్‌పూర్'

**కాగజ్‌నగర్, జూన్ 19 :** కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ మండలం జగన్నాథ్‌పూర్ వద్ద నిర్మిస్తున్న జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 21 ఏళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తి కాని పరిస్థితి నెలకొన్నది. ఎండకాలంలో పెండింగ్ పనులు పూర్తి వర్షాకాలంలో ఈ ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసి ఆయకట్టు రైతాంగానికి నీరందించేలా చేస్తారని ఎంతో ఆశలు పెట్టుకున్న రైతాంగానికి ఈ సారికూడా ఎండమావిగానే మారింది. గత ఏడాది రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధ్యాయనం చేసేందుకు కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల గ్యాస్ సంయుక్త కార్యదర్శి వినోద్ శేషన్ ఆధ్వర్యంలో కేంద్ర జలశక్తి శాఖ బృంద సభ్యులు పర్యటించారు. ఇందులో భాగంగా గతేడాది జూల్ 10న ఈ ప్రాజెక్టును కూడా సందర్శించారు. అసంపూర్తి దశ వీడని పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో వివరాలు



సేకరించారు. ఏడాది గడిచిన కూడా ఎలాంటి పురోగతి లేని పరిస్థితి ఏర్పడింది. ఈ సారి వేసే పంటలకు కనీసం ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవచ్చన్న పెట్టుకున్న ఆశలు ఈ సారి కూడా వర్షాధారంపైనే ఆధార పడాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. 2005లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సాఆర్ హాయంలో జగన్నాథ్‌పూర్ వద్ద పెద్దవాగు సమీపంలో జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.125 కోట్ల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. గ్యామన్ ఇండియా కాంట్రాక్టర్ పనులు దక్కించుకొని పనులు ప్రారంభించారు. సకాలంలో నిధుల విడుదల కాక పోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ పనుల నిలిపివేశారు. అనంతరం పాలకులు పట్టించుకోక పోవడం తో అతీగతీ లేని పరిస్థితి ఏర్పడింది. మళ్లీ ప్రభుత్వం స్పందించి కాల గడువు పరిమితి పెంచడంతో పనులు ప్రారంభించారు. ఫలితంగా కేవలం నాలుగేళ్ల పాటు పిల్లర్ల దశ వీడని పరిస్థితి ఏర్పడింది.

## చెంచు కుటుంబాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు.ప్రభుత్వ పథకాలన్నీ అర్హులకు అందించాలి.

- కలెక్టర్ కోయ శ్రీహర్ష





**పెద్దపల్లి** సంచార జీవులైన చెంచు కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం ముత్తారం మండలంలోని పారుపల్లి చెంచు గూడెం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు, ధర్యాపూర్ మోడల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు.పారుపల్లిలోని 15 చెంచు కుటుంబాలకు ఆధార్, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించినట్లు అధికారులు వివరించగా, అర్హులైన కుటుంబాలకు ప్రత్యేక నిధులతో షెడ్ల నిర్మాణం పూర్తిచేసినట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మించిన గృహాలను పరిశీలించిన కలెక్టర్ వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు చర్యలుచేపట్టాలనిసూచించారు.పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని జూలై 31 నాటికి పూర్తిచేయాలని, తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతం చేయాలని ఆదేశించారు. ధర్యాపూర్ మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేసి విద్యా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు కలెక్టర్ అడ్మిషన్లు అందజేశారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు




**హుజురాబాద్, జూన్ 19**
లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతూ ప్రతిపక్ష హోదా గౌరవాన్ని మరింత పెంచుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మైనారిటీ విభాగం నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు: ఏసీపీ మాధవి

**హుజురాబాద్, జూన్ 19**


విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసీపీ మాధవి హెచ్చరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వ హించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షా పులు, కిరాణా దుకాణాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన సిగరెట్లు, గుట్కా తదితర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీ పీ మాధవి మాట్లాడుతూ, 18 ఏళ్లలోపు విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయించడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని సూచి ంచారు.విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహిం చబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.ఈ తనిఖీల్లో హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఝార్ఖండ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

**న్యూఢిల్లీ, జూన్ 19 :**
ఝార్ఖండ్‌లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీజేపీ మద్దతుతో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి పరిమల్ నత్వానీ 28 ఓట్లతో విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ఝా 20 ఓట్లకే పరిమితమయ్యారు.ఇండియా బ్లాక్‌కు సంఖ్యాబలం ఉన్నప్పటికీ క్రాస్ ఓటింగ్ కారణంగా ఫలితం మారిపోయింది. జేఎంఎం అభ్యర్థి బైద్యనాథ్ రామ్ కూడా విజయం సాధించారు.ఈ ఫలితంతో ఇండియా బ్లాక్‌లో అంతర్గత విభేదాలపై చర్చ మొదలవగా, ఎన్డీఏ రాజ్యసభలో మరింత బలపడిందని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం/ తిరుమలాయపాలెం/ జూన్19/(పీపుల్స్ న్యూస్ )**
ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.
పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
అనంతరం తిరుమలా యపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థా యిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యపై వెంటనే స్పందన.. ఫతేనగర్‌లో నీటి సమస్యకు పరిష్కారం

**-- ఫతేనగర్ కంచి మహేందర్ చొరవతో బోర్ పంపు మరమ్మతులు.**

**బాలానగర్ జూన్ 20 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లోని గణేష్ ఆలయం సమీప ప్రాంత ప్రజలు గత ఏడు నెలలుగా తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోర్ పంపు పనిచేయకపోవడంతో స్థానిక బస్తీ వాసులు రోజువారీ అవసరాలకు సైతం ఇబ్బందులు పడుతూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఆశించిన పరిష్కారం లభించలేదని వాపోయారు.ఈ నేపథ్యంలో స్థానికుల విజ్ఞప్తిపై బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ స్పందించారు. పైపులైన్ రోడ్డులో నెలకొన్న సమస్య తీవ్రతను తెలుసుకున్న ఆయన వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని బోర్ పంపు పరిస్థితిని పరిశీలిం చారు. స్థానికులతో మాట్లాడి సమస్య వివరాలను తెలుసుకున్న అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా తన సొంత ఖర్చులతో బోర్ పంపు మరమ్మతు పనులను చేపట్టించారు. సాంకేతిక సిబ్బంది సహాయంతో మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయించడంతో బోర్ పంపు తిరిగి పనిచేయడం



ప్రారంభించింది. దీంతో గత ఏడు నెలలుగా నీటి కోసం పడుతున్న ఇబ్బందులకు తెరపడటంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కంచి మహేందర్‌కు బస్తీ వాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపడం అభినంద నీయమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవాభావంతో ముందుకు రావడం వల్లే సమస్య త్వరగా పరిష్కారమైందన్నారు. ఈ కార్యక్రమంలో కె. రమేష్, సురేష్, నజీర్, కాషాయ రాజు, లక్ష్మణ్, నూర్, అశోక్ చారి, రాజు, రఘు, అశోక్, చంద్, తిల్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. “ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం” ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని కంచి మహేందర్ తెలిపారు. ఫతేనగర్ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.

# సయ్యద్ అబ్బు బేకర్ హుస్సేన్ బర్త్ డే .

**– శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తోలు శ్రవణ్ కుమార్.**

**కుత్బుల్లాపూర్ జూన్ 19 (పీపుల్స్ న్యూస్)**
సయ్యద్ అబ్బు బేకర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని రోడా మేస్త్రి నగర్ లో ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక, ప్రజా వీక్షణం జన్మదిన పత్రిక, చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ తన అనుచరులతో కలిసి సయ్యద్ అబ్బు బేకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్తోలు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అదేవిధంగా ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత పదవులు తగ్గించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్, సయ్యద్, మహమ్మద్ బిలాల్ జబ్బర్, తదితరులు పాల్గొన్నారు





# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**-- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు..**

**- కార్యకర్తలకు మిఠాయిల పంపిణీ.**




బాలానగర్ జూన్ 20 ( పీపుల్స్ న్యూస్)

భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పటోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. దేశ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల పరిరక్షణలో ఆయన చేస్తున్న కృషి దేశ యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడు తూ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ దిశను చూపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, భరత్‌నగర్ కాలనీ మార్కెట్ చైర్మన్ కె. పుష్పరాజ్, వైస్ చైర్మన్ ప్రకాశ్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ కె. లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జి. రఘు, తూము సంతోష్, తూము వినయ్, రామ, సంధ్య, కృష్ణవేణి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లు -- ఆస్పత్రుల దుస్థితిపై సీపీఎం ఆందోళన

**-- కూకట్‌పల్లి యూపీహెచ్‌సీ, ప్రభుత్వ పాఠశాలల పరిశీలన**

**-- మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు వినతిపత్రాలు**



బాలానగర్ జూన్ 20 ( పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ విద్య, వైద్య రంగాల బలోపేతానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలలను సీపీఎం నాయకులు సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ మాట్లాడుతూ, కూకట్‌పల్లి ప్రభుత్వ యూపీహెచ్‌సీ ఆస్పత్రిలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనంపై మరో అంతస్తు నిర్మాణ పనులు చేపట్టడం ప్రమాదకరమని, ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో భవన భద్రతపై అధికారులు వెంటనే సమీక్ష నిర్వహించా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని, రోగులకు ఉపయోగపడే విధంగా మరుగుదొడ్లు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో శాశ్వత వైద్యులు లేకపోవడం, ప్రస్తుతం ఇన్‌ఛార్జి డాక్టర్‌తోనే సేవలు కొనసాగడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అవసరమైన వైద్యులు, నర్సులు, అటెండర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని, వెంటనే సిబ్బందిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై స్పందించాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిరాంకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం కూకట్‌పల్లి, హైదర్‌నగర్ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన సీపీఎం బృందం, అక్కడి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని కోరింది. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్‌ల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ కూకట్‌పల్లి ఎంఈవో రవీందర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాము, ధర్మరావు, తమ్మినేని కృష్ణారావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్లు

- కూకట్‌పల్లి యూపీహెచ్‌సీలో శాశ్వత వైద్యులు, నర్సులు, అటెండర్ల నియామకం
- ఆస్పత్రి భవన భద్రతపై తక్షణ పరిశీలన
- పారిశుధ్య సమస్యల పరిష్కారం, మరుగుదొడ్ల మరమ్మతులు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై నియంత్రణ
- విద్య, వైద్య రంగాలకు అధిక నిధుల కేటాయింపు

"ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను బలోపేతం చేయకపోతే సామాన్య ప్రజలపై మరింత భారం పడుతుంది" అని సీపీఎం నాయకులు పేర్కొన్నారు.

# నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సైబరాబాద్ సీపీ సమీక్ష







సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జియో ట్యాగ్ చేయబడిన 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్రతో కలిసి శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఎస్‌ఐలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న సీసీటీవీ కెమెరాల ప్రస్తుత స్థితి, పనితీరు, నిర్వహణ, జియో ట్యాగింగ్ మరియు రీ-వెరిఫికేషన్ ప్రక్రియపై సీపీ సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని "నేను సైతం" సీసీటీవీ కెమెరాల వివరాలను పరిశీలించారు. శేరిలింగంపల్లి జోన్‌లో 42,475, కూకట్‌పల్లి జోన్‌లో 53,424, కుత్బుల్లాపూర్ జోన్‌లో 41,143 సీసీటీవీ కెమెరాలు ఉండగా, కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాలు ఉన్నట్లు వెల్లడించారు. సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, దర్యాప్తు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నందున ప్రతి కెమెరా సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న "నేను సైతం" సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, రీ-వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని "నేను సైతం" సీసీ కెమెరాలను జియో ట్యాగ్ చేసి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్ సంఘాలు, విద్యాసంస్థలు "నేను సైతం" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, తమ ఇళ్లు, దుకాణాల వద్ద రోడ్డు వైపు కనిపించేలా ఒకటి లేదా రెండు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్హెచ్‌ఓలు, ఎస్‌ఐలు "నేను సైతం" సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్ర, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు, కమిషనరేట్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




కమలాపూర్, జూన్ 19

కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ సమర్థవంతమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు అనుకూలమైన అంశాలకు మద్దతు ఇస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు గాలిబు నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, పుల్ల శోభన్, పల్లె సమ్మిరెడ్డి, పెరుమాండ్ల పరశురాములు, ధర్మల శ్రీకాంత్, సముద్రాల కృష్ణ, జరగాలి శివకృష్ణ, ఆకినపెల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, మిల్కూరి శ్రీనివాస్, జన్ను బిక్షపతి, పుల్ల ఐలయ్య, భాషబోయిన రమేష్, శనిగరపు రమేష్, వంటకాల రాజిరెడ్డి, మాట్ల కళ్యాణ్, చందాబోయిన సాయిరామకృష్ణ, గుంపుల అశోక్, తాటిపాముల రాములు, కొమురెల్లి, చిలువేరు రవి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు డ డిజిటల్ అభ్యాసం'పై రెండు రోజుల శిక్షణ




కరీంనగర్ । జూన్ 19

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో "అన్నా అక్క మెంటర్‌షిప్" ఆధ్వర్యంలో "కృత్రిమ మేధస్సు ( ఏ వన్ డ డిజిటల్ అభ్యాసం" అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు కృత్రిమ మేధస్సు అంటే ఏమిటి, అది విద్యా రంగంలో ఎలా ఉపయోగపడుతుందో, డిజిటల్ సాంకేతికతల ద్వారా నేర్చుకునే విధానాలు ఎలా మారుతున్నాయో వివరించారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ ఆలోచనా విధానాన్ని అనుకరించే కంప్యూటర్ సాంకేతికతగా నిపుణులు వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఆధునిక విద్యలో డిజిటల్ నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని, విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవచ్చని సూచించారు. శిక్షణలో భాగంగా ఆన్‌లైన్ అభ్యాస వేదికలు, డిజిటల్ పాఠ్య వనరులు, కృత్రిమ మేధస్సు ఆధారిత విద్యా సాధనాలపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రూ.198 కోట్లతో కాళేశ్వరం దేవస్థానం అభివృద్ధి

**- రూపురేఖలు మార్చనున్న పునర్నిర్మాణ పనులు**

**- భక్తులకు మెరుగైన సౌకర్యాలు**



హుజురాబాద్, జూన్ 19

ప్రపంచ ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం క్షేత్రం మరోసారి భారీ అభివృద్ధి పనులకు నోచుకోనుంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. శతాబ్దాల చరిత్ర కలిగిన కాళేశ్వరం ఆలయం గతంలో జీర్ణోద్ధరణ పొందినప్పటికీ, ఇటీవల భక్తుల రద్దీ గణనీయంగా పెరగడంతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధిచేయాలనినిర్ణయించారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలు, పుష్కర ఘాట్లు, భక్తుల వసతి భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కాగా, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్య ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల దేవాదాయ శాఖ కమిషనర్ కూడా కాళేశ్వరంలో సమీక్ష నిర్వహించారు. అలాగే, మరుగున పడిన ఆది ముక్తేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో కాళేశ్వరం క్షేత్రం మరింత ఆధ్యాత్మిక, పర్యాటక ఆకర్షణగా మారనుందని అధికారులు **భావిస్తున్నారు.**

# మాదక ద్రవ్యాల రవాణాకు సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా - 'ఈగల్' నివేదికలో నమ్మలేని నిజాలు



టెక్నాలజీ ప్రపంచాన్ని మార్చేస్తే, అదే టెక్నాలజీని వాడుకుంటూ మత్తు వ్యాపారులు వేస్తున్న మైండ్ బ్లోయింగ్ ఎత్తుగడలు చూసి అటు ఇంటెలిజెన్స్ వర్గాలు, ఇటు పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. పేరు, అడ్రస్‌కు పొంతన ఉండదు. కేవలం మీ చేతిలో ఉన్న మొబైల్‌లో ఒకే ఒక్క క్లిక్‌తో ఆర్డర్ ఇస్తే చాలు మత్తు పదార్థాలు నేరుగా మీ ఇంటి తలుపు తడుతున్నాయి. ఏకంగా మనం రోజువారీ వాడే క్యాబ్, డెలివరీ అగ్రిగేటర్ సర్వీసులను వాడుకుంటూ సాగుతున్న ఈ సరికొత్త 'స్మార్ట్ డ్రగ్' దందా ఏంటి ఈ స్మార్ట్ డ్రగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్న ఆ అంతర్జాతీయ కింగ్‌పిన్స్ ఎవరు? ఈగల్ అధికారులు నివేదికలో బయటపెట్టిన ఆ నమ్మలేని నిజాలు ఏంటనేది ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.డార్క్‌వెబ్ వేదికగా ఈ దందా : మాదకద్రవ్యాల రవాణా కోసం విక్రేతలు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, టెక్నాలజీని ఆయుధంగా చేసుకుంటున్నారు. క్రయవిక్రేతల పేర్లు బయటపడకుండా ఉండేందుకు డార్క్?వెబ్ వేదికగా ఈ దందా నడిపిస్తున్నారు. కొనుగోలుదారులు డార్క్ వెబ్‌లో తప్పుడు పేరు, తప్పుడు చిరునామా ఇస్తూ కేవలం ఫోన్ నంబర్ మాత్రం అసలైంది ఇస్తున్నారు. పార్సిల్ బుక్ అవ్వగానే వచ్చే బుకింగ్ నంబర్ ఆధారంగా అది ఎక్కడికి వచ్చిందో ట్రాక్ చేస్తూ కష్టమర్లే నేరుగా కొరియర్ కార్యాలయానికి వెళ్లి సరుకును గుట్టుచప్పుడు కాకుండా తెచ్చుకుంటున్నారు. ఈ-కామర్స్? వెబ్?సైట్ల ద్వారా విక్రయం : హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్లను ఏకంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తుండటం కలకలం రేపుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే చాలు హోమ్ డెలివరీ సర్వీస్?లాగా ఇంటికే సరఫరా చేస్తున్నారు. నెదర్లాండ్స్, బెల్జియం, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి అంతర్జాతీయ కొరియర్ సంస్థల ద్వారా ఈ మత్తు పదార్థాలు నగరానికి వస్తున్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు.

ఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర : కొకైన్, హెరాయిన్ వంటి ఖరీదైన మత్తుమందుల సరఫరాలో ఆఫ్రికా దేశస్తులదే ప్రధాన పాత్ర అని ఈగల్ నివేదిక వెల్లడించింది. ఒకే వ్యక్తి వేర్వేరు దేశాల నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి వస్తున్నారని తేలింది. ఒకవేళ దొరికిపోతే ఒక దేశం పాస్‌పోర్టును బయటపెట్టి బెయిల్ రాగానే మరో దేశం పాస్‌పోర్టుతో పారిపోతున్నారని అధికారులు నిర్ధారించారు."అఫెండర్ మొదట దొరికాడు అంటే ఫారెన్ రెసిడెన్స్‌రిజిస్ట్రర్ ఆఫీస్ ప్రతి రాష్ట్రంలో ఉంటుంది. వారికి వీళ్లను అప్పగించాలి. అప్పుడు వారు డిటెన్షన్‌కు ఏర్పాటు చేస్తారు. అయితే ఇలా దొరికిన వారి డేటా అంతా డిజిటల్? కాదు, కాబట్టి వాళ్లు వేరే పాస్‌పోర్ట్‌తీసుకుని మళ్లీ వస్తారు" – వివేకానందరెడ్డి, విశ్రాంత ఎక్సైజ్ డీసీపీహవాలా మార్గంలో రూ.కోట్లు : కేటుగాళ్లు మత్తు మందుల విక్రయంతో ఆర్జించిన రూ.కోట్లాది మొత్తాన్ని హవాలా మార్గంలో తమ దేశాలకు చేరవేస్తున్నారు. నైజీరియా నుంచి దుస్తుల కొనుగోళ్ల కోసం వచ్చే వ్యాపారులకు డ్రగ్స్ విక్రేతలు ఇక్కడి డబ్బును ఇవ్వడం, వారు ఆ డబ్బుతో దుస్తులు కొని నైజీరియాకు ఎగుమతి చేయడం, తిరిగి అక్కడ ఆ సరుకు అమ్మిన సొమ్మును డ్రగ్ కింగ్‌పిన్స్ ఖాతాల్లో జమ చేయడం వంటి పక్కా స్కెచ్‌తో హవాలా దందాను నడిపిస్తున్నారు. ఆన్‌లైన్ మాయాజాలంతో యువతను నిర్వీర్యం చేస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ మాఫియా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీస్ యంత్రాంగం సరికొత్త అస్త్రాలను సిద్ధం చేస్తోందని అధికారులు చెబుతున్నారు.

# స్కూలు నిండినది : ఆ సర్కారు బడుల్లో 'హౌస్‌ఫుల్' బోర్డులు




**సిద్దిపేట :** మా పాఠశాలలో ప్రవేశాలు పూర్తయ్యాయి. ఇంకా వెయిటింగ్‌లో వందల మంది పిల్లలున్నారు. ఎవరైనా పిల్లలు మానేస్తే చూద్దాం.' సాధారణంగా ఇలాంటి సంభాషణను కార్పొరేట్ స్కూల్స్?లో చూస్తుంటాం. కానీ కొన్ని ప్రభుత్వ బడులు చాలా డిమాండ్‌ను ఎదుర్కొంటున్నారు. తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు వరుస కడుతుండటంతో అందరికీ సమాధానం చెప్పలేక పలు విద్యాసంస్థలు గేట్లకు 'హౌస్‌ఫుల్ బోర్డులు' పెడుతున్నాయి. కార్పొరేట్? స్థాయి వసతులు, అధునాతనమైన ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉన్న ఆదర్శ పాఠశాలలపై ఈటీవీ భారత్? ప్రత్యేక కథనం.బాలికలకు బస్సు, హాస్టల్ సౌకర్యం : వనపర్తిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది మొత్తం 905 మంది విద్యార్థులు చదువుకున్నారు. కానీ ప్రస్తుత సంవత్సరం ప్రవేశాల సంఖ్య వెయ్యి దాటింది. ఇందులోని పదవ తరగతిలో మొత్తం ఆరు సెక్షన్లు (ఆంగ్ల మాధ్యమం – 4, తెలుగు – 2) ఏర్పాటయ్యాయి. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్స్? అందుబాటులో ఉన్నాయి. స్కూల్? నుంచి అక్కడికి వెళ్లడానికి బస్సు సౌకర్యం ఉంది. బడిలో డిజిటల్? బోధనా కొనసాగుతోంది. బాలికలకు హస్తకళలు, కరాటే, యోగా, చిత్రలేఖనం, కూచిపూడి నృత్యం వంటివి నేర్పిస్తున్నారు.ఇక్కడ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు : నిజామాబాద్ జిల్లాలోని మోపాల్ మండలం బోర్గాం(పి) జిల్లా పరిషత్ పాఠశాలలో గత సంవత్సరం 1,005 మంది విద్యార్థులు చదువుకున్నారు. ఇక్కడ ఒక్కో తరగతిలో 45 మందికి ప్రవేశం కల్పించారు. పోటీ కారణంగా ఈ సంవత్సరం అదనంగా మరో ఐదుగురికి ప్రవేశం కల్పిస్తున్నారు. 400 మంది తల్లిదండ్రులు మార్చిలోనే పేర్లు నమోదు చేయించుకున్నారు. వారిలో 200 మందికి అడ్మిషన్లు ఇచ్చారు. ఇక్కడ 40 మంది ఉపాధ్యాయులున్నారు. 'అటల్ టింకరింగ్? ల్యాబ్?' రూ.20 లక్షల నీతి అయోగ్ నిధులతో నిర్మించారు. కంప్యూటర్ విద్య, డ్రాయింగ్, ఒకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడే పని చేసిన గడ్డం గంగారెడ్డి, సత్యనారాయణరావు, నర్రా రామారావు వంటివారు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.ఒలింపియాడ్? వంటి ప్రతిభా పరీక్షలకు సన్నద్ధం : సిద్దిపేట జిల్లాలోని ఇందిరానగర్ పాఠశాలలో ఈ సంవత్సరం 6, 8వ తరగతుల్లో 210 సీట్లకు 691 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల వంటి జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కింద నాట్కో సంస్థ రూ.2 కోట్లు నిధులిచ్చింది. వాటితోనే అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఉన్నత విద్య, ఉద్యోగ పరీక్షల్లో రాణించేలా ఒలింపియాడ్ వంటి ప్రతిభా పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు రాజప్రభాకర్ రెడ్డి తెలిపారు.550 సీట్లు – 3,200 అప్లికేషన్స్? : నల్గొండ జిల్లాలోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్?రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 550 సీట్లు ఉన్నాయి. ఏప్రిల్ నుంచి దరఖాస్తులు మొదలవ్వగా 3,200 మంది అప్లై చేసుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.8 కోట్లు పెట్టి నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. పిల్లలు పుస్తక పఠనానికే పరిమితం కాకుండా 'ఆలోచించడం, అనుభూతి చెందడం, సృష్టించడం' విదేశాల్లో ఆదరణ పొందిన వాల్డోర్ఫ్ విద్యా విధానాన్ని టీచర్స్ అనుసరిస్తున్నారు.

# ఐటీ సంస్థలు ఉద్యోగులను విడతల వారీగా కార్యాలయాల నుంచి పంపించే విధానాన్ని అమలు చేయాలి












**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :** ఐటీ సంస్థలు ఉద్యోగులను విడతల వారీగా కార్యాలయాల నుంచి పంపించే విధానాన్ని అమలు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్ సూచించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ , వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయనతో పాటు ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్ డా. సృజన, అసిస్టెంట్ సీఎంసీ కమిషనర్. వేణుగోపాల్ రెడ్డి, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్. హనుమంత్ రావు, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్.నరేందర్ ,ఏసీపీ . చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ ఎస్సీ సీఈఓ నావెద్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా నిర్వహించడం, అలాగే అత్యవసర పరిస్థితులకు వేగవంతమైన స్పందన అందించేందుకు ఆకస్మిక భారీ వర్షాల సమయంలో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, పౌర మరియు ట్రాఫిక్ అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన అందించేందుకు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో సైబరాబాద్ కన్వర్జెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే నీరు నిలిచిపోయే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐటీ కారిడార్ పరిధిలో రహదారులపై నిలిచిపోయే వాహనాలు, చెట్లు లేదా ఇతర అవరోధాలను తక్షణమే తొలగించేందుకు టోయింగ్ క్రేన్లు, వాటర్ పంపులు మరియు ప్రత్యేక క్విక్ రెస్పాన్స్ పెట్రోలింగ్ బృందాలనులి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్న సుమారు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులులి ఆకస్మిక వర్షాల సమయంలో ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు సంస్థలు మరియు ఉద్యోగులకు పలు సూచనలు జారీ చేశారు. భారీ వర్షాల హెచ్చరికలు ఉన్న సమయంలో రోడ్లపై ఒక్కసారిగా ట్రాఫిక్ ఒత్తిడి పెరగకుండా నివారించేందుకు,. అలాగే క్లౌడ్‌బర్స్ట్ లేదా ఆకస్మిక భారీ వర్షాల సమయంలో వర్షం తగ్గే వరకు ఉద్యోగులు కార్యాలయ ప్రాంగణాల్లోనే సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటీ కారిడార్‌కు ప్రతిరోజూ సుమారు లిలి1.2 లక్షల సింగిల్-ఆక్యుపెన్సీ వాహనాలు వస్తున్నట్లు గుర్తించారు . ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉద్యోగులు కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించడం, అలాగే మెట్రో రైలు మరియు ఆర్టీసీ బస్సులను ఎక్కువగా వినియోగించేలా సంస్థలు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు వాణిజ్య సముదాయాలు, ఐటీ పార్కులు , కార్యాలయ సముదాయాలు తమ ప్రాంగణాల్లోని లిరెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ డ్రైనేజీ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# బడి పిల్లల "సురక్షితమైన విద్యా హక్కును" కాపాడటమే తమ ప్రధాన లక్ష్యం

**- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్**









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :** బడి పిల్లల "సురక్షితమైన విద్యా హక్కును" కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఒక కీలక ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తో పాటు రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబరితి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల యునిసెఫ్ ప్రతినిధి డా. జెలాలెం బిర్హాను తఫెస్సే; హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి; టీజీఎస్ఆర్టీసీ ఈడీలు వెంకన్న, శ్రీధర్‌లు; డీఈఓ ఎస్. యాదయ్య; హెచ్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ సి. శేఖర్ రెడ్డి, తదితర సీనియర్ అధికారులు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు . ఈ సమావేశంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నగర ట్రాఫిక్ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ప్రయాణ భద్రతను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఎల్లప్పుడూ "మీ కొరకు, మీతో, ఎల్లప్పుడూ" అనే నినాదంతో పనిచేస్తుందని, నగరంలో మొత్తం వాహనాల సంఖ్య 92.96 లక్షలకు పెరిగిందని, ప్రతిరోజూ సగటున 1,500 కొత్త వాహనాలు రిజిస్టర్ అవుతుండటం ట్రాఫిక్ సాంద్రత తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. ఈ ఏడాది జనవరి నుండి మే వరకు నగరంలో మొత్తం 1,604 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, వాటిలో 141 ప్రాణాంతకమైనవి, 86 తీవ్ర గాయాలైనవి, 1,377 సాధారణ గాయాలైన కేసులు ఉన్నాయని వెల్లడించారు. ఇదే ఐదు నెలల కాలంలో 18 ఏళ్ల లోపు పిల్లలకు సంబంధించిన ప్రమాదాలను విశ్లేషిస్తే, మొత్తం 128 మంది పిల్లలు బాధితులుగా మిగిలారని, వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, నలుగురికి తీవ్ర గాయాలు, 117 మందికి సాధారణ గాయాలయ్యాయని తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి పాఠశాల యాజమాన్యాలు కఠిన నిబంధనలను పాటించాలన్నారు. ప్రతి పాఠశాల తమ విద్యార్థులు ఏయే రవాణా మార్గాల ద్వారా బడికి వస్తున్నారో తెలిపే ప్రయాణ ప్రణాళిక డేటాబేస్ నిర్వహించాలని స్పష్టం చేశారు. పాఠశాలల వద్ద పోలీస్ సిబ్బందిని పూర్తిగా మోహరించడం సాధ్యం కాదని, పాఠశాలలు తమ సొంత ఖర్చులతో తగినంత మంది 'ట్రాఫిక్ మార్షల్స్'ను నియమించుకుని గేట్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. జీవో ఎంఎస్ నెం. 187 ప్రకారం, జీహెచ్ఎంసీ పరిధిలోని పాఠశాలలు తమ మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 30 శాతం స్థలాన్ని పార్కింగ్ కొరకు కేటాయించాలని, రోడ్లపై వాహనాలను నిలిపి ట్రాఫిక్ జామ్‌లు సృష్టించరాదని, పాఠశాలల వద్ద సైనేజ్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్కూల్ ఆటోలలో ఆరుగురు పిల్లల కంటే ఎక్కువ మందిని ఎక్కించవద్దని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణలోని స్కూల్ జోన్లపై జరిపిన క్షేత్రస్థాయి పరిశీలనలో 80 శాతం పాఠశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు, 90 శాతం చోట్ల వేగ పరిమితి బోర్డులు, 70 శాతం రోడ్లపై జీబ్రా క్రాసింగ్‌లు లేవని వెల్లడైందని, ఈ నేపథ్యంలో యునిసెఫ్ చొరవతో హైదరాబాద్‌లోని 12 పాఠశాలలకు స్కూల్ జోన్ మౌలిక వసతులను కల్పించారని, మిగిలిన ప్రైవేట్ యాజమాన్యాలు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని కోరారు. ఒకే పరిసర ప్రాంతంలో రెండు కంటే ఎక్కువ పాఠశాలలు ఉన్నచోట, బడి ప్రారంభ, ముగింపు సమయాలలో కనీసం 15 నిమిషాల తేడా ఉండేలా యాజమాన్యాలు సమయాల మార్పు చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే 4 సంవత్సరాలు పైబడిన పిల్లలకు కూడా ఖచ్చితంగా హెల్మెట్ ధరింపజేయాలని, కార్లలో ప్రయాణించేటప్పుడు అందరూ సీట్‌బెల్ట్ ధరించాలని, 12 సంవత్సరాల లోపు పిల్లలను ముందు సీట్లో కూర్చోబెట్టకూడదని తల్లిదండ్రులకు సూచించారు. రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి , ఐఏఎస్ గారు మాట్లాడుతూ, దేశంలో రహదారి ప్రమాదాల మరణాల రేటులో మన రాష్ట్రం 9వ లేదా 10వ స్థానంలో ఉండటం ఆందోళనకరమని, రాష్ట్రంలో ఏటా దాదాపు 7,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. బస్సు డ్రైవర్లకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ద్వారా రీఫ్రెషర్ కోర్సు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆటోలు, ఒమ్నీ వ్యాన్లు వంటి ప్రైవేట్ రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి రవాణా శాఖ పోర్టల్‌లో కొత్తగా ప్రత్యేక ట్యాబ్‌ను తీసుకువస్తున్నామని, యాజమాన్యాలు తమ విద్యార్థులు వచ్చే ప్రైవేట్ వాహనాలు, డ్రైవర్ల వివరాలను సేకరించి ఇందులో నమోదు చేయాలని, ఇది భద్రతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. యునిసెఫ్ ప్రతినిధి డా. జెలాలెం బిర్హాను తఫెస్సే మాట్లాడుతూ ప్రయాణ సమయాల్లోనే చిన్నారులకు ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటోందని, నివారించదగిన రోడ్డు ప్రమాదం వల్ల ఒక్క చిన్నారి ప్రాణం కోల్పోయినా అది ఉమ్మడి వైఫల్యమే అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాలని కోరుతూ, భద్రతా వ్యవస్థల బలోపేతానికి యునిసెఫ్ ఎల్లప్పుడూ మద్దతు అందిస్తుందని ప్రకటించారు.హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ సి. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నగరాన్ని సురక్షితంగా ఉంచడానికి పీపీపీ విధానంలో కౌన్సిల్ పనిచేస్తోందని, త్వరలోనే బైక్ పెట్రోలింగ్ వాహనాల రెండవ బ్యాచ్‌ను ప్రారంభించబోతున్నామని వెల్లడించారు . ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి భద్రతా అంశాలపై శిక్షణ ఇస్తామని, ప్రతి వారం పాఠశాలల్లో జరిగే ప్రార్థనా సమయంలో కనీసం ఒక నిమిషం పాటు రహదారి భద్రత గురించి విద్యార్థులకు వివరించాలని కోరారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ నగరంలోని రహదారులు, ఫుట్‌పాత్‌ల నిర్వహణ ద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. చాలా పాఠశాలల్లో ఆట స్థలాలు, పార్కింగ్ వసతులు ఉన్నప్పటికీ, వాహనాలను లోపలికి అనుమతించకుండా రోడ్డుపైనే పార్క్ చేయిస్తున్నారని, ఇది నిబంధనల ఉల్లంఘన కనుక తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్, దోమల నివారణ, డెంగ్యూ నియంత్రణపై కూడా పాఠశాలల యాజమాన్యాలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, మాట్లాడుతూ.. పాఠశాలల లక్ష్యం కేవలం అకడమిక్ ర్యాంకులు సాధించడమే కాకూడదని, అంతకంటే సురక్షితమైన వాతావరణంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రతి విద్యాసంస్థ తమకంటూ కొన్ని కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పెట్టుకుని, తమ విద్యార్థులు ఎలాంటి ప్రమాదాల బారిన పడలేదని, సైబర్ నేరాలు, డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిలో ఇన్వాల్వ్ కాలేదని సగర్వంగా చెప్పుకోగలిగినప్పుడే ఆ పాఠశాల విజయవంతమైనట్లు లెక్క అని పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్‌ను పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, నిబంధనలు ఉల్లంఘించే విద్యార్థుల వివరాలను పాఠశాలలకు పంపిస్తామని, యాజమాన్యాలు కూడా సదరు విద్యార్థులపై కఠినంగా వ్యవహరిస్తూ వారికి నెగిటివ్ మార్కులు కేటాయించాలన్నారు. రాండమ్ తనిఖీల్లో స్కూల్ డ్రైవర్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే సదరు పాఠశాల పేరును కూడా బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థి ఇల్లు దాటినప్పటి నుండి తిరిగి క్షేమంగా ఇంటికి చేరే వరకు ప్రతి దశలోనూ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పాఠశాలలదేనని స్పష్టం చేశారు.ప్రతి పాఠశాల తప్పనిసరిగా ఒక ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్‌ను నియమించుకోవాలన్నారు. బడి పరిసరాల్లో సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌ల ఏర్పాటుకు, ట్రాఫిక్ మార్షల్స్ నియామకానికి పాఠశాలలు తమ సొంత నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. గత విద్యాసంవత్సరంలో పాఠశాలల పరిసరాల్లో ఇల్లీగల్ వ్యాపారాలపై 500 చోట్ల దాడులు నిర్వహించామని, పాఠశాలల పరిసర ప్రాంతాల నుండి 100 మీటర్ల లోపు ఎలాంటి పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలకు కూడా నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. పాఠశాల చుట్టుపక్కల వాతావరణాన్ని పర్యవేక్షించడానికి యాజమాన్యాలు తమ సొంత నిధులతో విజిలెన్స్ సెంటర్లు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణ, సమర్థ ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక శిక్షణ పూర్తి












**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :** ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించడం, ప్రమాదాలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ అన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలోని 24 మంది పోలీస్ కానిస్టేబుళ్ల కోసం నిర్వహించిన 10 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 8 నుండి జూన్ 19 వరకు తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల సందర్భాల్లో స్థానిక దర్యాప్తు అధికారులకు సమర్థవంతంగా సహకరించడం, ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం వంటి లక్ష్యాలతో ఈ కోర్సును రూపొందించారు. యువ కానిస్టేబుళ్లలో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించేందుకు 24 మంది సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ అందించారు. ఈ కోర్సులో పోలీసు శాఖకు చెందిన సీనియర్ డీఎస్పీ స్థాయి అధికారులు, న్యాయ నిపుణులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు, వైద్య నిపుణులు , పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షకులు విస్తృతంగా తరగతులు నిర్వహించారు. శిక్షణలో భాగంగా కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ దాఖలు వరకు అనుసరించాల్సిన విధానాలు, క్రైమ్ సీన్ మేనేజ్‌మెంట్, సాక్ష్యాధారాల సేకరణ, వాటిని ఫోరెన్సిక్ ప్రయోగశాలలకు పంపించడం, ప్రమాద బాధితులకు రక్షణ , వైద్య సహాయం అందించడం, డాక్యుమెంటేషన్ నిర్వహణ తదితర అంశాలపై సైద్ధాంతిక , ప్రాయోగిక శిక్షణ అందించారు. మోటార్ వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, తెలంగాణ పోలీస్ శాఖ వినియోగిస్తున్న, అత్యవసర స్పందన విధానాలపై ప్రత్యేక పాఠాలు బోధించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ప్రత్యేక చొరవతో ఈ కోర్సును నిర్వహించారు. కోర్సు డైరెక్టర్‌గా సతీష్ కుమార్, సీనియర్ డీఎస్పీ, కోర్సు కో–ఆర్డినేటర్‌గా పి. జ్ఞానేంద్ర రెడ్డి, డీఎస్పీ బాధ్యతలు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవానికి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కవిత హాజరై శిక్షణ ప్రాముఖ్యతను వివరించగా, ముగింపు కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రస్తుత ట్రాఫిక్ నిర్వహణలో ఈ శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. ముగింపు సందర్భంగా పాల్గొన్న 24 మంది శిక్షణార్థులకు ధృవపత్రాలు అందజేసి అభినందించారు.

# పందుల బెడదతో ఆయిల్ పామ్ తోటలకు నష్టం రైతు ఆవేదన

**జూన్ 19, భూపాలపల్లి :**



చిట్యాల మండలంలోని హెచ్‌పి గ్యాస్ గోదాం ఎదురుగా ఉన్న రైతు శిలపాక నర్సయ్యకు చెందిన ఆయిల్ పామ్ తోటలో పందుల బెడద తీవ్రంగా మారింది. దాదాపు 20 పెద్ద పందులు, వాటి పిల్లలు కలిపి సుమారు 60 వరకు గుంపులుగా తోటలోకి ప్రవేశించి పామాయిల్ కాయలను తింటూ పంటను ధ్వంసం చేస్తున్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల కారణంగా ఆయిల్ పామ్ చెట్లకు నష్టం వాటిల్లడంతో పాటు రైతుకు ఆర్థికంగా కూడా తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. పంట పొలాల్లో స్వేచ్ఛగా సంచరిస్తున్న పందులు వ్యవసాయ భూములను పాడుచేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఈ పందులు గ్రామంలోకి వచ్చి ఇళ్ల పరిసరాల్లో తిరుగుతూ, కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి కూడా చొరబడుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెద్దగా అరుస్తూ ప్రజలకు నిద్ర లేకుండా ఇబ్బందులు కలిగిస్తున్నాయని వాపోయారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు, పందుల యజమాని వెంటనే స్పందించి పందులను నియంత్రించే చర్యలు చేపట్టాలని, పంట పొలాల్లోకి రాకుండా చూడాలని రైతు శిలపాక నర్సయ్యతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే పంటలకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# జమ్మికుంటలో గుట్కా, పొగాకు ఉత్పత్తులపై తనిఖీలు




**జమ్మికుంట, జూన్ 19 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు, ఏసీపీ హుజూరాబాద్ పర్యవేక్షణలో జమ్మికుంట సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని పాన్ షాపులు, బెల్ట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తుల విక్రయం చట్టరీత్యా నేరమని వ్యాపారులకు అవగాహన కల్పించారు. సీఓటీపీఏ–2003 చట్టంలోని సెక్షన్–6 ప్రకారం ఈ నిబంధనలు అమల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ప్రజలు ఇలాంటి విక్రయాలు గుర్తిస్తే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీస్ ధృవీకరణ అత్యంత కీలకం

**- తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్.**





**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :** పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీస్ ధృవీకరణ అత్యంత కీలకమైన అంశమని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ అన్నారు. పాస్‌పోర్ట్ ధృవీకరణ ప్రక్రియలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందిస్తున్నందుకు తెలంగాణ పోలీసులకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మక "ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్"ను ప్రదానం చేసింది. దేశవ్యాప్తంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ సేవల్లో తెలంగాణ పోలీసుల విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రకటించింది. న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో జూన్ 17 నుంచి 19 వరకు నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవా దివస్ వేడుక సందర్భంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ శాఖ ఉన్నతాధికారులు, దేశవ్యాప్తంగా ఉన్న పాస్‌పోర్ట్ కార్యాలయాలు, వివిధ రాష్ట్రాల పోలీసు శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించడంలో తెలంగాణ పోలీసులు చూపుతున్న నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం, క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేయడం, ప్రజా సేవలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అందిన 8,67,741 పాస్‌పోర్ట్ దరఖాస్తుల్లో ఇప్పటికే 8,67,452 (99%) దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు పూర్తి చేశారు. అంతకుముందు 2024–25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తులను సగటున ఏడు రోజుల లోపే ధృవీకరించి దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును ప్రదర్శించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా 2013–16 మధ్య కాలంలో పనిచేసిన ప్రస్తుత డీజీపీ సి.వి. ఆనంద్ 2014లో పాస్‌పోర్ట్ ధృవీకరణ కోసం ప్రత్యేకంగా 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. 2015లో ఈ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి పాస్‌పోర్ట్ ధృవీకరణ సేవల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ తెలంగాణ పోలీసులకు ఇప్పటివరకు ఏడు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఇది దేశంలోని అత్యుత్తమ పోలీస్ సంస్థలలో తెలంగాణ పోలీసులకు ప్రత్యేక స్థానం కల్పించింది. పాస్‌పోర్ట్ ధృవీకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ పోలీసులు అభివృద్ధి చేసిన 'వెరిఫాస్ట్' వ్యవస్థ కృత్రిమ మేధస్సు, డేటా మ్యాచింగ్ సాంకేతికతల ఆధారంగా పనిచేస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా దరఖాస్తుదారుల వివరాలను సీసీటీఎన్ఎస్ , పూర్వపు పాస్‌పోర్ట్ రికార్డులు, ఇతర డేటాబేస్‌లతో సరిపోల్చి అనుమానాస్పద వివరాలు, నకిలీ దరఖాస్తులు, నేర చరిత్ర ఉన్న వ్యక్తులను త్వరితగతిన గుర్తించే అవకాశం కలుగుతోందన్నారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వేదికలపై అందుబాటులో ఉన్న ఈ వ్యవస్థ పోలీసు అధికారులకు ధృవీకరణ ప్రక్రియలో తోడ్పాటు అందించడమే కాకుండా, దరఖాస్తుదారులకు కూడా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తోంది. భవిష్యత్తులో పౌరులు తమకు అనుకూలమైన సమయాన్ని ఎంచుకుని ధృవీకరణ అపాయింట్‌మెంట్‌ను షెడ్యూల్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా సేవలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ పోలీసులు పలు సాంకేతిక సంస్కరణలను అమలు చేస్తున్నారు. ఈ అవార్డు తెలంగాణ పోలీసు సిబ్బంది అంకితభావం, సేవా దృక్పథానికి ప్రతిబింబమని, భవిష్యత్తులో మరింత వేగవంతమైన, ప్రజలకు చేరువైన సేవలను అందించేందుకు ఇది స్ఫూర్తినిస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు.

# పాఠశాల పరిసరాల్లో తాంబాకు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరిక
- 6 కిలోల తాంబాకు ఉత్పత్తులు సీజ్..
- ముగ్గురిపై కేసులు నమోదు



**(వీణవంక,)** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో తాంబాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న పాన్‌షాపులపై ఎస్సై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 6 కిలోల తాంబాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ కేసులో ఎం.డి. ముస్తర్, ఎం.డి. జీలాని, ఎం.డి. మసీరుద్దీన్‌లపై కేసులు నమోదు చేశారు. తాంబాకు ఉత్పత్తుల వినియోగం తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని, ముఖ్యంగా విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. పాఠశాలల పరిసరాల్లో ఎవరైనా తాంబాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గాంధీ భవన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో భావి భారత ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ యువత, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడని పేర్కొన్నారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దత్తాత్రేయుని తొలి అవతారం- పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ దత్త క్షేత్ర విశేషాలివే!

ఆంధ్రప్రదేశ్?లోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పిఠాపురం గ్రామం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందింది. ఇటు పాదగయగా, అటు పురుహూతికా అమ్మవారి శక్తిపీఠంగా విరాజిల్లుతున్న ఈ పవిత్ర క్షేత్రం దత్త క్షేత్రంగా కూడా విరాజిల్లుతోంది. త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభులు జన్మించిన పుణ్యస్థలం పిఠాపురం. ఈ కథనంలో దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో శ్రీపాద వల్లభస్వామి వెలసిన శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం గురించిన విశేషాలు తెలుసుకుందాం.



**దత్తాత్రేయుని అవతార విశేషం**

లోకకల్యాణార్థమై భగవంతుని అతీంద్రియ దివ్యశక్తి దుష్టశిక్షణకు, శిష్ట రక్షణకు అవతారాలు స్వీకరిస్తుంది. అలాంటి అవతారాలు ముఖ్యంగా మూడు రకాలని చెప్పవచ్చు. అవి, అంశావతారాలు, పూర్ణావతారాలు, జ్ఞానావతారాలు. ఇందులో అనేవారు జ్ఞానావతారలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**దయాస్వరూపుడు దత్తుడు**

దత్తాత్రేయుడు గురు స్వరూపం. మానవునిలో అంతర్లీనంగా ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టడమే దత్తాత్రేయుని లక్ష్యం. అజ్ఞానం తొలగిపోతే జ్ఞానాభివృద్ధికి కావలసిన సాధనా మార్గాన్ని సాధకుడు అనుసరించి ముక్తి సోపానాన్ని అధిరోహిస్తాడు. దత్తాత్రేయుడు స్మర్తృగామి! అంటే సాధకుడు మనస్సులో తలచిన వెంటనే వచ్చి ఆదుకుని, ఆపదలను పోగొట్టి సుఖశాంతులను ప్రసాదించే దయాస్వరూపుడు.

**దత్తాత్రేయుని అవతార స్వీకారం**

కలియుగంలో ప్రజలు ధర్మాన్ని విడిచి, ఆచారహీనులై, వ్యసనాలకు బానిసలై ప్రాపంచిక సుఖాలే పరమార్థంగా భావిస్తూ పతనమై పోతున్న దశలో భగీరథుడు పితృరుణం విమోచనం కోసం ఆకాశగంగను భూమి మీదకు తెచ్చినట్లుగా దత్తాత్రేయుడు శ్రీపాద వల్లభుల అవతార రూపంలో మానవాళిని ఉద్ధరించడానికి ఈ భూమి మీద అవతరించారు. శ్రీపాద వల్లభులు వెలసిన పుణ్య ప్రదేశం శ్రీపాద వల్లభ అనఘా దత్తక్షేత్రంగా భాసిల్లుతోంది

**శ్రీపాద వల్లభ అనఘా దత్త క్షేత్రం**

ఆంధ్రదేశంలో గోదావరి జిల్లా పీఠికాపురంలో 1320 -- 1350 మధ్య కాలంలో శ్రీపాద వల్లభులు జన్మించినట్లుగా ఆధారాలున్నాయి. కాలక్రమంలో పీఠికాపురమే పిఠాపురంగా మారింది. పిఠాపురం దత్త క్షేత్రాల్లో ప్రముఖ క్షేత్రం. శ్రీ గురు దత్తాత్రేయుని ప్రథమ అవతారం అయిన "శ్రీ పాద శ్రీ వల్లభ" స్వామి ఈ క్షేత్రంలో జన్మించారని చారిత్రక ఆధారాలున్నాయి. ఈనాటికి ఆయన జన్మించిన గృహం అక్కడ దర్శించుకోవచ్చు. ఆ మహానుభావుడు నివసించిన ఆ పవిత్ర గృహం ప్రస్తుతం "శ్రీ పాద శ్రీ వల్లభ మహా సంస్థాన ం"గా ఏర్పాటు అయ్యింది. శ్రీ కుక్కుటేశ్వర దేవాలయంలో శ్రీ దత్తాత్రేయుల వారు స్వయంభూ విగ్రహరూపంలో దర్శనం ఇస్తారు.

**సాకార రూపంలో దర్శనమిచ్చే దత్తాత్రేయుని అవతారం**

భారతదేశంలో దత్తాత్రేయుని స్వయంభూ విగ్రహం కేవలం పిఠాపురంలో మాత్రమే కనిపిస్తుంది. మిగతా దత్త క్షేత్రములలో స్వామి వారి పాదుకలు మాత్రమే దర్శనమిస్తాయి. ఈ సందర్భంగా శ్రీపాద వల్లభుల అవతార విశేషం గురించిన చరిత్ర క్లుప్తంగా తెలుసుకుందాం.

**దత్తునిపై బ్రాహ్మణ దంపతుల భక్తిప్రపత్తులు**

పిఠాపురంలో రాజశర్మ, సుమతి అనే బ్రాహ్మణ దంపతులు ఉండేవారు. రాజశర్మ అతిథి అభ్యాగతులకు సేవచేసే స్వభావం కలవాడు. ఆయన ధర్మపత్ని సుమతి కూడా అన్నివిధాల అనుకూలవతి. ఇరువురూ దత్తాత్రేయుని భక్తులే కావడం విశేషం.

**దత్తాత్రేయుని అనుగ్రహం**

ఈ పుణ్యదంపతుల భక్తి ప్రపత్తులకు ప్రసన్నుడైన దత్తాత్రేయుడు ఒక అమావాస్య రోజున అనగా రాజశర్మ పితృకర్మ చేయవలసి వచ్చిన రోజున అవధూత వేషంలో వచ్చి భిక్షను అడిగాడు. బ్రాహ్మణ భోజనం పూర్తి కాకుండా ం భిక్షపెట్టే ఆచారం లేకపోయినా సుమతి ఆ అవధూతకు భిక్షను ఇచ్చుటచే, సంతోషించిన దత్తాత్రేయుడు తన నిజరూపాన్ని ధరించి సుమతిని ఏదైనా వరం కోరుకోమని ఆదేశించాడు.

**పుత్ర భిక్ష కోరిన సుమతి**

దత్తాత్రేయ దర్శనంతో ఆనంద సాగరంలో మునిగిన ఆమె దత్తుని అనేక విధాలుగా స్తోత్రం చేసింది. గతంలో తనకు చాలామంది పుత్రులు కలిగి చనిపోయారని, మిగిలిన ఇద్దరు పుత్రుల్లో ఒకరు గుడ్డివాడు, మరొకరు కుంటివాడని, అందువల్ల తనకు యోగ్యుడైన దత్తుని వంటి కుమారుని అనుగ్రహించమని ప్రార్థించింది. ఆమె ప్రార్థనకు దత్తాత్రేయుడు ప్రసన్నుడై 'తథాస్తు' అని అనుగ్రహించాడు. తదనంతర కాలంలో ఆ దంపతులకు సకల శుభ లక్షణాలతో ఒక కుమారుడు జన్మించగా, ఆ బాలునికి శ్రీపాదుడు అని నామకరణం చేసి అల్లారుముద్దుగా పెంచసాగారు.

**శ్రీపాదుల సన్యాసదీక్ష**

శ్రీపాదునికి 16 సంవత్సరాల వయస్సు వచ్చింది. తల్లిదండ్రులు వివాహం చేయాలని సంకల్పించారు. తన తల్లిదండ్రుల అభిప్రాయాన్ని గ్రహించిన శ్రీపాదుడు తనకు సంసారంపై ఆసక్తి లేదని సన్యాసం స్వీకరించడానికి తల్లి అనుమతి కోరాడు. అందుకు దుఃఖిస్తున్న తల్లిందండ్రులను శ్రీపాదుడు ఓదార్చి, తన అమృతమైన చూపులతో తన సోదరులకు గల గుడ్డితనాన్ని, కుంటితనాన్ని పోగొట్టి వారిని సంతోషపెట్టాడు. వారిరువురు కృతజ్ఞతతో శ్రీపాదుని పాదములు తాకగా. ఆశ్చర్యకరంగా వారు సకల వేదశాస్త్రాల్లో పండితులైనారు.

**దేశసంచారం**

శ్రీపాద వల్లభుడు తన తల్లిదండ్రుల అనుమతితో పిఠాపురం నుంచి ఉత్తర ముఖంగా బయలుదేరి కాశీ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ నుంచి బదరికాశ్రమం చేరి నరనారాయణ దర్శనం చేసుకుని భక్తులకు దత్తదీక్షను అనుగ్రహించారు. నెమ్మదిగా పశ్చిమ సముద్ర తీరాన ఉన్న గోకర్ణ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ నుంచి కర్ణాటకలోని కురుపురంలో కొంతకాలం భక్తులను అనుగ్రహించారు. తదనంతర కాలంలో శ్రీపాద వల్లభులు తన భక్తురాలికి ఇచ్చిన వరం ప్రకారం మహారాష్ట్రలోని కరంజియా గ్రామంలో నృసింహసరస్వతిగా అవతరించారు.

**నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ**

నృసింహ సరస్వతిగా స్వామి వారు మహారాష్ట్రలో సంచారం చేస్తూ కృష్ణ పంచ గంగా సంగమం నర్సోబావాడి అనే గ్రామంలో నివసించి అనేకమంది భక్తులను రక్షించి దత్త దీక్ష అనుగ్రహించారు. అక్కడ దత్త భక్తులను అనుగ్రహించడం కోసం తన నిర్గుణ పాదుకలు ప్రతిష్ఠ చేశారు. తరువాత సాంగ్లీ జిల్లాలోని ఔదుంబర క్షేత్రంలో కొంతకాలం నివసించారు. అక్కడ కాలం దత్త భక్తులను అనుగ్రహించిన తరువాత సమీపంలో గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశారు.

**అవతార సమాప్తి**

గాణగాపురంలో గురుపాదుకలు ప్రతిష్ఠ చేశాక కొంతకాలం దేశ సంచారం చేస్తూ చివరకు

# జ్యేష్ఠ లక్ష్మి ప్రవేశించిన ఇంట్లో లక్ష్మీదేవి ఉండదా పురాణాలు చెప్పే రహస్యం ఇదే!

: జ్యేష్ఠ లక్ష్మి లేదా అలక్ష్మి అనే పిలిచే ఈ దేవత కొలువై ఉన్న చోట దరిద్రం తాండవిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. జ్యేష్ఠ లక్ష్మి నివసించే చోట లక్ష్మీదేవి ఉండదు. అంతేకాదు అలక్ష్మి నివసించే ప్రదేశంలో అరిష్టం జరుగుతుందని శాస్త్రం చెబుతోంది. సాధారణంగా ఎలాగైతే లక్ష్మీదేవి నివాసస్థానాలు ఉన్నాయో, అలాగే అలక్ష్మి స్థానాలు కూడా ఉన్నాయి. అలాంటి అలక్ష్మి స్థానాలు ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ఉండడం వల్ల జ్యేష్ఠ లక్ష్మి వెళ్లిపోయి, లక్ష్మీదేవి తిరిగి వస్తుంది. ఇంతకూ ఎవరీ జ్యేష్ఠ లక్ష్మి? ఆమె నివాస స్థానాలు ఏంటి? జ్యేష్ఠ లక్ష్మిని తొలగించుకోవడం ఎలా? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.





**ఎవరి జ్యేష్ఠాదేవి?**

హిందూ పురాణాల ప్రకారం జ్యేష్ఠ లక్ష్మి, లేదా జ్యేష్ఠా దేవి దారిద్రం, దుఃఖం, దురదృష్టానికి అధిదేవత. సంపదకు దేవత అయిన శ్రీ మహా లక్ష్మికి ఈమె అక్క. ఈమెను అలక్ష్మి లేదా మూదేవి అని కూడా పిలుస్తారు. క్షీరసాగర మథనంలో ఈమె లక్ష్మీదేవి కంటే ముందుగా ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి.

**జ్యేష్ఠాదేవి స్వరూపం**

జ్యేష్ఠా దేవి వికృతమైన రూపం కలిగి ఉంటుందని, ఏనుగు తొండం, లావుపాటి శరీరం, మందపాటి పెదాలు, బిరుసు జుట్టుతో, గాడిదను వాహనంగా కలిగి ఉంటుందని పురాణాల్లో వర్ణించి ఉంది.

**పురాణ నేపథ్యం**

లక్ష్మీదేవిని వివాహమాడే ముందు విష్ణుమూర్తి ఆమెకంటే పెద్దదైన జ్యేష్ఠాదేవికి వివాహం జరిపించాలని సంకల్పించి, ఉద్దాలకుడు అనే మునికి ఈమెను ఇచ్చి వివాహం జరిపించాడు. ఇక స్థూల వదన, అశుభకారిణి, అరుణ నేత్రి, కఠిన గాత్రి, బిరుసు శిరోజాలను కలిగిన జ్యేష్ఠాదేవిని ఉతన ఆశ్రమానికి తీసుకొచ్చాడు.

**జ్యేష్ఠాదేవి అసహనం**

నిరంతర హోమధూమ సుగంధాలతో, వేద నాదాలతో నిండిన ఆశ్రమాన్ని చూసి జ్యేష్ఠా దేవి దుఃఖిస్తూ "ఓ ఉద్దాలకా! నాకు ఈ చోటు సరిపడదు. వేదాలు ధ్వనించే చోట, అతిథి పూజా సత్కారాలు జరిగే చోట, యజ్ఞయాగాదులు నిర్వహించే స్థలాల్లో నేను నివసించను. అన్యోన్య అనురాగం గల భార్యాభర్తలు ఉన్న చోటగానీ, పితృదేవతలు పూజించే చోటగానీ, ధర్మనిష్ఠుడు, నీతివేత్త, ప్రేమగా మాట్లాడేవాడూ, గురుపూజా దురంధరుడు ఉండే స్థలాల్లో నేను ఉండను' అని చెప్పింది.

**జ్యేష్ఠాదేవికి ప్రియమైన స్థావరాలు**

జ్యేష్ఠ లక్ష్మి ఇంకా 'ఎక్కడ అస్తమానం ఆలుమగలు దెబ్బలాడుకుంటూ ఉంటారో, ఏ ఇంట్లో అతిథులు నిరాశతో ఉస్సూరుమంటారో, ఎక్కడయితే వృద్ధులకు, మిత్రులకు, సజ్జనులకు అవమానాలు జరుగుతూంటాయో, ఎక్కడయితే దురాచారాలు, పరద్రవ్య, పర భార్యాపహరణ శీలులైన వారు ఉంటారో అలాంటి చోట మాత్రమే నేనుంటాను. గోహత్య చేసేవాళ్లు, బ్రహ్మ హత్యాది పాతకులు ఎక్కడ ఉంటారో నేనక్కడ ఉండటానికి ఇష్టపడతాను" అని జ్యేష్ఠాదేవి ఉద్దాలకునితో అంటుంది.

**జ్యేష్ఠాదేవిని విడిచి వెళ్లిన మహర్షి**

జ్యేష్ఠాదేవి మాటలకు కించిత్తు నొచ్చుకున్న వేదవిదుడైన ఉద్దాలకుడు "ఓ జ్యేష్ఠా! నువ్వు కోరినట్లుగా నీకు తగిన నివాస స్థానాన్ని అన్వేషించి వస్తాను. అంతవరకూ నువ్వీ రావిచెట్టు మొదట్లోనే కదలకుండా కూర్చో" అని చెప్పి బయల్దేరి వెళ్లాడు. భర్త ఆజ్ఞ ప్రకారం రావి చెట్టు మొదలులో జ్యేష్ఠాదేవి అలాగే ఉండిపోయింది. ఉద్దాలకుడు ఎంతకాలానికి రాకపోవడంతో పతి విరహాన్ని భరించలేక పెద్దపెట్టున దుఃఖించసాగింది.

**విష్ణుమూర్తిని అభ్యర్థించిన లక్ష్మీదేవి**

జ్యేష్ఠాదేవి రోదనలు వైకుంఠంలో ఉన్న లక్ష్మీనారాయణుల చెవుల్లో పడ్డాయి. వెంటనే లక్ష్మి తన అక్కగారిని ఊరడించవలసిందిగా విష్ణువును కోరింది. విష్ణువు జ్యేష్ఠాదేవి ఎదుట ప్రత్యక్షమై, ఆమెని ఊరడిస్తూ "ఓ జ్యేష్ఠాదేవీ! ఈ రావిచెట్టు నా అంశతో కూడి ఉంటుంది. కనుక, నువ్వు దీని మూలంలోనే స్థిర నివాసం ఏర్పరచుకుని ఉండిపో, ప్రతి శుక్రవారం, శనివారం నిన్ను పూజించే గృహస్తుల యందు లక్ష్మీదేవి నివసిస్తూ ఉంటుంది" అని చెప్పాడు.

**జ్యేష్ఠ లక్ష్మి ఇక్కడ ఉండదు!**

ఆ విధంగా ప్రతి శుక్రవారం, శనివారం రావి చెట్టును పూజించి, రావి చెట్టు మొదట్లో ఆవనూనెతో దీపారాధన చేసి, జ్యేష్ఠాదేవికి షోడశోపచార విధులను అర్పించే వారిపట్ల శ్రీదేవి కనక వర్షం కురిపిధర్మాసమానంగా స్వీకరించాలని చెప్పడానికే జ్యేష్ఠాదేవి లక్ష్మి దేవి సోదరిగా జన్మించిందని అంటారు. ఏది ఏమైనా శాస్త్రంలో చెప్పిన విధంగా నియమాలు పాటించి జ్యేష్ఠాదేవికి సగౌరవంగా వీడ్కోలు పలికి లక్ష్మీదేవిని ఆహ్వానిద్దాం.

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!




కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూం స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట.సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు.తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసా _యని సలహా ఇస్తున్నారు.సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా,˘లహా ఇస్తున్నారు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ గుడిలో "నాణేలే" ప్రసాదం! - సిరిసంపదలు లభిస్తాయని నమ్మకం



ఏదైనా దేవాలయానికి వెళ్తే అక్కడ కొలువైన దేవతామూర్తిని దర్శించుకుంటాం. ఆ తర్వాత అక్కడ ప్రసాదంగా అందించే లడ్డూ, పులిహోర, పొంగలి వంటి ప్రసాదాలను స్వీకరిస్తాం. అన్ని దేవాలయాల్లోనూ ఇదే పద్ధతి ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం ప్రసాదంగా నాణేలను ఇస్తుంటారు. పైగా ఆ నాణేలను సాక్షాత్తూ మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తారు! ఇంతకీ ఆ గుడి ఎక్కడ ఉంది? విశిష్టతలేంటి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.నాణేలను ప్రసాదంగా పంచే ఆచారం రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో బానోడా బాలాజీ ఆలయంలో ఉంది. పంచముఖి హనుమాన్?తోపాటు లక్ష్మీరాణి / సిద్ధిధాత్రి దేవి, శ్రీ కృష్ణుడు – జగన్నాథ స్వామి, రామ్ – జానకి మందిరం సహా ఎంతో మంది దేవతామూర్తులు కొలువైన ఈ ఆలయంలో.. భక్తులు కానుకగా సమర్పించిన చిల్లర పైసలనే మళ్లీ ప్రసాదంగా ఇచ్చే సంప్రదాయం ఉంది. ఇలా ఇచ్చిన డబ్బులను భక్తులు తమ ఇంట్లోని బీరువాల్లో లేదా వ్యాపార సంస్థల్లోని గల్లా పెట్టెల్లో భద్రంగా దాచుకుంటారు. ప్రసాదంగా ఇచ్చిన డబ్బులను ఖర్చు చేయకుండా భద్రంగా దాచిపెట్టుకుంటే, ఆ ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, వ్యాపారాల్లో అపారమైన లాభాలు వస్తాయని బలంగా విశ్వసిస్తారు. అందుకే, ఆ నాణేలను లక్ష్మీ ప్రసాదంగా భావిస్తూ భద్రంగా దాచుకుంటుంటారు.ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. కోరుకున్న కోరికలు నెరవేరిన తర్వాత భక్తులు మళ్లీ ఈ ఆలయానికి వస్తారట. రావడమే కాకుండా ప్రసాదంగా పొందిన ఆ సొమ్ముకు, మరికొన్ని డబ్బులను అదనంగా జోడించి తిరిగి స్వామివారి హుండీలో సమర్పిస్తారు. ఇది ఒక రకమైన "దైవిక పెట్టుబడి" లాంటిదని స్థానికులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల ఆలయానికి వచ్చే ఆదాయం పెరగడమే కాకుండా, పేద ధనిక భేదం లేకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు అందుతాయని నమ్ముతారు.భక్తికి ప్రతిరూపంగా బనోడా బాలాజీ: ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరమూ పెరుగుతూనే ఉంది. కేవలం ప్రసాదంగా ఇచ్చే డబ్బు కోసమే కాకుండా, ఆ స్వామిని దర్శించుకుంటే కష్టాలన్నీ తొలగిపోతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందనే నమ్మకంతో వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఇలా ప్రసాదంగా డబ్బును ఇచ్చే సంప్రదాయం దేశంలోని మరే ఇతర ఆలయంలోనూ కనిపించకపోవడంతో.. బానోడా బాలాజీ ఆలయం ఆధ్యాత్మిక రంగంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిందని అంటున్నారు.ధన ప్రసాదం కేవలం ఆ రోజుల్లో మాత్రమే: అయితే.. ప్రసాదంగా నాణేలు ఇచ్చే పద్ధతి ఏడాదిలో కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుంది. సాధారణ రోజుల్లో ఆలయ ద్వారాలను మూసేసి, శయన ముద్రలో ఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే చేస్తారు. సంవత్సరంలో కేవలం రెండు ప్రత్యేక రోజుల్లో మాత్రమే ఈ గర్భగుడి తలుపులను భక్తుల దర్శనం కోసం తెరుస్తారు. చైత్ర పూర్ణిమ, కార్తిఉన్న అమ్మవారికి నిత్య పూజలు మాత్రమే క పూర్ణిమ? సమయాల్లో మాత్రమే ఆలయ ప్రధాన పూజారి భక్తులకు పంచమేవా, విభూతితోపాటు హుండీ నుంచి తీసిన కరెన్సీ నోట్లు, నాణేలను ప్రసాదంగా పంపిణీ చేస్తారట. ఇక్కడ ప్రసాదంగా దొరికే ఒక్క రూపాయి అయినా సరే, అది తమ జీవితాలను మారుస్తుందని భక్తులు నమ్ముతారు. ఇక మిగిలిన రోజుల్లో అన్నీ దేవాలయాల మాదిరే ఇతర ఆహార పదార్థాలను ప్రసాదంగా పెడుతుంటారు.

## తెలంగాణ ఉద్యమకారుల వేదిక, (టి యు వి రిజిస్ట్రేన్ నంబర్ 74/2026

- ఉద్యమకారుల వేదిక ఉద్యమ గర్జన విజయ వంతం చెసిన33జిల్లా ల ఉద్యమకారులకు ఉద్యమాభివందనలు శుభాకాంక్షలు...
- టి యు వి రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ.
- 33జిల్లాల తెలంగాణ ఉద్యమకారులకు దిశా /నిర్దేశం సలహాలు సూచనలు..
- హక్కులు కోసం నిరంతరం పోరాడుదాం లేదా ఉద్యమం తీవ్రత సృష్టిద్దాం...




**ఉమ్మడి ఆదిలాబాద్ :జూన్ 19 :**తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో 33జిల్లా ల ఉద్యమ కారులు చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఉద్యమ గర్జన కార్యక్ర మం తరలి వచ్చి విజయ వంతం చెసినప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉద్యమకారులకు ఉద్యమాభివందానలు తెలుపుతూ ఉద్యమ కారులకు దిశా నిర్దేశం చెశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల వేదిక క్రమశిక్షణతో పనిచేస్తుంది.

- తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఐక్యతతో పనిచేస్తుంది
- తెలంగాణ ఉద్యమకారుల వేదికలో కొనసాగదలుచుకున్నవారు చైర్మన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలి,
- తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఒకరి వ్యక్తిగత ఇష్టాలు ఆధారంగా ఏర్పడలేదు,
- తెలంగాణ ఉద్యమకారుల వేదికలో అందరూ సమానమే

తెలంగాణ ఉద్యమకారుల వేదికలో మీరు నాయకులను కలవడం తప్పుకానే కాదు. కానీ చైర్మన్ కు తెలియజేయకుండా కలవడం తప్పు. ఎందుకంటే ఏదైనా ఒక తప్పు జరిగితే తెలంగాణ ఉద్యమకారుల వేదిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. కనుక ఇకపై తెలంగాణ ఉద్యమకారుల వేదికలో ఉండే సభ్యులు అందరూ కూడా చైర్మన్ పర్మిషన్ తీసుకొని చేయాలని కోరుతున్నాం ఉద్యమకారుల ఐక్యత ఎక్కడ దెబ్బతినకూడదు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక తెలంగాణలో ఒక బలమైన రిజిస్టర్ సంఘం తెలంగాణ ఉద్యమకారుల వేదికలో క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు ఉండాలే. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు నిర్ణయాలు తీసుకోకూడదు.తెలంగాణ ఉద్యమకారుల వేదికలో రాష్ట్ర కమిటీ ఉన్నది, జిల్లా కమిటీలు ఉన్నవి. నియోజకవర్గ కమిటీలు ఉన్నవి. మండల కమిటీలు ఉన్నవి. అందరి నిర్ణయం ప్రకారమే పోవాలి. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు నడుచుకోకూడదని తెలియజేస్తున్నానని, ఒక ప్ర కటనలో టి యు వి చైర్మన్ నరాల సత్యనారాయణపేర్కొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఓదెల : జూన్19 :**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ లో కాంగ్రెస్ అగ్ర నాయకులు , భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సీట్ల పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.భావి భారతదేశానికి కాబోయే ప్రధాని అని దేశ భవిష్యత్తు కోసమే నిరంతరం తపిస్తూ భారత్ జోడయాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి వారి సమస్యలను పార్లమెంట్లో వినిపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు
పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల స్థానిక నాయకులతో కలిసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరి రవి గౌడ్ , సతురి రాజేశం, సుధాకర్ రెడ్డి,కొమురయ్య, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతైనా అవసరం

**- డిసిపి రక్షితా కృష్ణమూర్తి**













**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 19 (పీపుల్స్ న్యూస్) :**
విధి నిర్వహణలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతైనా అవసరమని, అందుకు ఇటువంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని డిసిపి రక్షితా కృష్ణమూర్తి అన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదేశాల మేరకు, పోలీస్ సిబ్బంది అందరూ ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో శుక్రవారం మధ్యాహ్నం రామకృష్ణ మఠం ప్రశాంత వాతావరణంలో ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మఠం సిబ్బంది సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన తో పాటు అడిషనల్ డిసిపి నరసయ్య , గాంధీనగర్ డివిజన్ ఏసిపి యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సదస్సులో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ పరిధిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నుండి విచ్చేసిన స్నేహ వారి బృందం పోలీస్ సిబ్బందికి పోషకాహార విలువలు, సమతుల్య ఆహారం , నిరంతర విధి నిర్వహణలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై క్లాస్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ పరిధిలోని ఇన్స్పెక్టర్లతో పాటు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన పెంపొందించుకున్నారు..

## తాట్ పల్లి జీపీ లో శ్రమదానం తో రోడ్డు మరుమ్మతులు చేపట్టిన 2వ వార్డు,బేస్తావాడవాసులు

- అధికారుల నిర్లక్ష్యం శ్రమాధానం తో రోడ్డు బాగుచేసుకున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు, జీపీ పాలక వర్గం
- స్వచ్ఛందంగా రోడ్డు మరుమ్మతులు చేసిన గ్రామస్తులు




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** కౌటాల మండలం పరిధిలోని తా ట్ పల్లి జీపీ పరిధి లోని,2వవార్డు బెస్తవాడలో దెబ్బతిన్న రహదారి కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు. పలు మార్లు అధికారుల, జీపీ పాలక వర్గం సభ్యులకు ద్రుష్టి కి తీసుకోవెల్లిన ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం తో స్థానికులు స్వయంగా ఏడ్ల బండ్ల ద్వారా శ్రమధానం చేసి మారమ్మతులు చేపట్టి వాడవాసులు, యువకులు, పెద్దలు కలిసి గుంత లను మొరం మట్టి తో పూడ్చి రాకపోకలకు అనువుగా మార్చారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శాశ్వతపరిస్కారం కోసం సంబధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బెస్త వాడ వాసులు పాల్గొన్నారని ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి సమస్య పై కార్యదర్శిని చరవాణి ద్వారా వివరణ కోరగా సానుకూలంగా స్పందించింది.గ్రామంలో నూతన పాలక వర్గ సభ్యులున్నరని సర్పంచ్ గ్రామాభివృద్ధి చెస్తారని తెలిపారు. సర్పంచ్ ను వివరణ కోరగా,2వ వార్డు బెస్త వాడ వాసూలు రోడ్డు మరుమ్మత్తులు చేయాలని,పలు మార్లు విన్నవించారాని జీపీ లో బడ్జెట్ లేక పనులు చేయలేక పోతున్నమని అన్నారు. పనులు జీపీ ద్వారా మరమ్మతులు చేస్తానని చెప్పిన వారు శ్రమాధానం తో రోడ్డు బాగుచేసుకున్నారని పేర్కొన్నారు.

## ఈస్గావ్‌లో ఇండియా1 ఏటీఎం ఆర్థిక అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది




**జూన్ 19 :** ఈస్గావ్ ఈస్గావ్‌లోని స్థానిక ఇండియా1 ఏటీఎం కియోస్క్ వద్ద ఇటీవల ఒక ముఖ్యమైన ఆర్థిక అక్షరాస్యత మరియు ఏటీఎం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. సురక్షితమైన బ్యాంకింగ్ అలవాట్లు, డిజిటల్ లావాదేవీలు మరియు ఆర్థిక సమ్మిళితంపై గ్రామీణ వినియోగదారులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.

# కలుషిత ఆహారంతో ఏటా 15 లక్షల మంది మృత్యువాత.. వెల్లడించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ..

ఆహార భద్రత ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి నేరుగా సంబంధించిన అంశం. అయితే ప్రపంచవ్యాప్తంగా కలుషితమైన ఆహారం ఇప్పటికీ తీవ్రమైన ఆరోగ్య సమస్యగా కొనసాగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) తాజాగా హెచ్చరించింది. హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు లేదా రసాయనాలతో కలుషితమైన ఆహారం కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 15 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు వెల్లడించింది. 2000 నుంచి 2021 వరకు 194 దేశాలకు సంబంధించిన డేటాను విశ్లేషించిన డబ్ల్యూహెచ్‌ఓ, ప్రతి సంవత్సరం దాదాపు 88.6 కోట్ల మంది అసురక్షిత ఆహారం వల్ల వచ్చే వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించింది. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలు ఈ ప్రమాదానికి అత్యధికంగా గురవుతున్నారని నివేదిక పేర్కొంది. చిన్నారుల్లో ఆహార సంబంధిత వ్యాధుల ప్రమాదం పెద్దలతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.ఈ ప్రాంతాల్లోనే అధికం..ఆహార భద్రత కేవలం ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని డబ్ల్యూహెచ్‌ఓ స్పష్టం చేసింది. ప్రతి భోజనం, ప్రతి కుటుంబం, ప్రతి రోజూ దీనితో ముడిపడి ఉంటుందని సంస్థ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధుల సంఖ్య గత రెండు దశాబ్దాల్లో కొంత మేర తగ్గినప్పటికీ, ప్రాంతాల మధ్య తీవ్ర అసమానతలు కొనసాగుతున్నాయని అధ్యయనం వెల్లడించింది. ఆఫ్రికా, ఆగ్నేయాసియా ప్రాంతాల్లోనే ప్రపంచంలోని మొత్తం ఆహార సంబంధిత అనారోగ్య కేసుల్లో దాదాపు మూడు వంతులు నమోదవుతున్నాయి. అలాగే మొత్తం మరణాల్లో 60 శాతం ఈ ప్రాంతాల్లోనే సంభవిస్తున్నాయి.బ్యాక్టీరియా, వైరస్‌లే ప్రధాన కారణాలు..2021లో నమోదైన సుమారు 86 కోట్ల ఆహార సంబంధిత అనారోగ్య కేసుల్లో ఎక్కువ భాగం బ్యాక్టీరియా, వైరస్‌లు వంటి జీవ సంబంధిత ప్రమాదాల వల్లే సంభవించినట్లు డబ్ల్యూహెచ్‌ఓ గుర్తించింది.



ఇవే ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే మరణాల విషయంలో రసాయన కాలుష్యం మరింత ప్రమాదకరంగా ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది. ముఖ్యంగా ఆర్సెనిక్, సీసం (లెడ్)లను విషప్రభావం జీవ సంబంధం లేని ప్రధాన ప్రమాద కారకాలుగా గుర్తించారు. వాతావరణ మార్పులు కూడా ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పుల ప్రభావంతో ఆహారం కలుషితమయ్యే ప్రమాదం అధికమవుతోందని వారు హెచ్చరించారు. అలాగే యాంటీ బయోటిక్ నిరోధకత (యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్) పెరగడం వల్ల సంక్రమణలకు చికిత్స చేయడం మరింత కష్టతరమవుతోందని పేర్కొన్నారు.ఉత్పాదకత తగ్గుదలతో ఆర్థిక వ్యవస్థకు నష్టం..ఆరోగ్య ప్రభావాలతోపాటు ఆహార సంబంధిత వ్యాధులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా భారీ భారం మోపుతున్నాయి. 2021లో మాత్రమే ఈ వ్యాధుల కారణంగా ఉత్పాదకత తగ్గిపోవడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సుమారు 647 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు అధ్యయనం అంచనా వేసింది. ఆహారాన్ని సురక్షితంగా నిల్వ చేయడం, పరిశుభ్రత పాటించడం, సరిగ్గా వండిన ఆహారాన్ని తీసుకోవడం, శుభ్రమైన నీటిని వినియోగించడం వంటి చర్యలు ఆహార సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం ఆహార భద్రతపై మరింత అవగాహన అవసరమని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని

**:- తహశీల్దార్ ఎండి ముజీబ్ కు వినతి**



**మద్దూర్: 19జూన్,:**
స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున మద్దూర్ మండల స్వర్ణకారులు తహశీల్దార్ ఎండి ముజీబ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారుల పాత్ర ఎనలేనిదని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బతుకులు మారతాయనుకుంటే, నానాటికి దిగజారి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ వారు పెద్ద ఎత్తున జూవెల్లరీ షాపులు నెలకొల్పుతూ మోసపూరితమైన ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ.. స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల దృష్ట్యా స్వర్ణకారులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించారు. ఇందులో భాగంగా 3 డిమాండ్లను వినతిప్రతంలో పేర్కొన్నారు.
1. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పాలకమండలి నియమించాలి
2. జీవో నెంబర్ 272ను సవరించి, స్వర్ణకారులకు దొంగ బంగారం రికవరీ నుండి కాపాడాలి
3. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకార కుల వృత్తిదారులకు రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలికార్యక్రమంలో మండల స్వర్ణకారులు రఘు చారి, బాబు చారి, మల్లయ్య చారి, పెంటయ్య చారి, నాగేష్ చారి, శ్యామ్ చారి, రమేష్ చారి, గణేష్ చారి, రాహుల్ చారి, కృష్ణ చారి, గోపాల్ చారి,తదితరులు పాల్గొన్నారు

# శరణార్థుల హక్కుల పట్ల సంఘీభావం తెలుపలేమా!

## (20 జూన్ "ప్రపంచ శరణార్థి దినోత్సవం" సందర్భంగా)

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణు కోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులు లేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరే వారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందిన వారు, ఏ దేశానికి చెందని వారు, అనేక ఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారందరూ శరణార్థుల జాబితాలో వస్తారు.

**ప్రపంచ శరణార్థి దినోత్సవం-2026 ఇతివృత్తం :** శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 20 జూన్ రోజున "ప్రపంచ శరణార్థి దినోత్సవం (వరల్డ్ రెఫ్యూజీ డే)"ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారితో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2026 ప్రపంచ శరణార్థి దినోత్సవం ఇతివృత్తంగా "అందరు సురక్షితంగా ఉండే వరకు శరణార్థులకు సంఘీభావం ప్రకటిద్దాం" అనే అంశాన్ని నిర్ణయించారు. 2026 శరణార్థి వారం ఇతివృత్తంగా "సూపర్ పవర్‌గా పౌర సమాజం" అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించ వద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారి జీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారి పట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి.

**భారత్‌లో శరణార్థుల సమస్యలు:** భారత్‌లోకి శ్రీలంక, మియాన్మార్, అఫ్ఘానిస్థాన్, చిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేల మంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రెహింగ్యాలు, టిబెటన్లు, చక్మా-హాజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్ని సార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడంతో జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం, భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రొహింగ్యాలు కూడా శరణార్థులు నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7 శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87 శాతం శరణార్థులు అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినోత్సవ వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సహానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటు పడదాం. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# డిజిటల్ అంతరాన్ని అధిగమిద్దాం

## (జూన్ 20న "ప్రపంచ వై-ఫై దినోత్సవం" సందర్భంగా)

ప్రతి సంవత్సరం జూన్ 20న జరుపుకునే "ప్రపంచ వై-ఫై దినోత్సవం(వరల్డ్ వై-ఫై డే), "కనెక్టెడ్ కమ్యూనిటీస్ ఫోరమ్" నాయకత్వంలో "వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ అలయన్స్" నిర్వహించే ఒక ప్రత్యేకమైన ప్రపంచవ్యాప్త కార్యక్రమం. "వై-ఫై" అనేది "వైర్‌లెస్ ఫిడిలిటీ"కి సంక్షిప్త రూపంగా విస్తృతంగా బోధించబడుతూ ఆమోదించబడింది. ఈ రోజున మన దైనందిన జీవితాలకు వై-ఫై అందించే గొప్ప సహకారాన్ని, ఆవిష్కరణను, ఇంటర్నెట్ సదుపాయం లేని వారిని అనుసంధానించాలనే లక్ష్యాన్ని మనం తీసుకుంటున్నాం. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 4 బిలియన్లకు పైగా ప్రజలకు ఇంటర్నెట్ సదుపాయం లేదు. ఇంటర్నెట్ సదుపాయం అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజలకు వృద్ధిని అందిస్తుంది, వారి సామాజిక చలనశీలతను, కంప్యూటర్ అక్షరాస్యతను మెరుగుపరుస్తుంది, అలాగే వారి విద్యా అవకాశాలను సుసంపన్నం చేస్తుంది. ఈ దినోత్సవం 1997లో ప్రారంభమై ప్రతి ఏటా మరింత ఉత్సాహంతో కొనసాగుతున్నది.

**అనుసంధానం లేని వారిని అనుసంధానిద్దాం:** ప్రపంచ వై-ఫై దినోత్సవం, డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో వైర్‌లెస్ టెక్నాలజీ పోషించిన పరివర్తనాత్మక పాత్రను వేడుకగా జరుపుకుంటుంది. అలాగే, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో "అనుసంధానం లేని వారిని అనుసంధానించే" నిరంతర కార్యాన్ని ఇది ప్రముఖంగా చాటి చెబుతుంది. ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటు ధరలో, సుస్థిరంగా అందించే ప్రయత్నాలను ఇది హైలైట్ చేస్తుంది. తద్వారా, అణగారిన వర్గాలకు విద్య, పరిశోధన, టెలి-హెల్త్, ఆర్థిక అవకాశాలను కల్పిస్తుంది. 1977 నాటి తొలి 2 వీఎజూం నెట్‌వర్క్‌ల నుండి నేటి ఆధునిక గిగాబిట్-స్పీడ్ వై-ఫై 6, వై-ఫై 7 టెక్నాలజీల వరకు వేగవంతమైన పురోగతిని ఈ రోజు గుర్తిస్తుంది. ఇటీవల ప్రారంభించిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ యొక్క "పరివర్తన కోసం ఆవిష్కరణలు" (×అఅశీజ్ఞ్వ ˉశీ ం్తీఖుఅంటశీతీఎ) అనే థీమ్‌కు అనుగుణంగా, ఈ సంవత్సరం ప్రపంచ వై-ఫై దినోత్సవ వేడుకలను "భారతదేశాన్ని పరివర్తన చెందిస్తూ, ప్రపంచం కోసం ఆవిష్కరిస్తూ" (Transforming India, Innovating for the World) అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు.

**ప్రధానమంత్రి వై-ఫై యాక్సెస్ నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్, PM-WANI:** ప్రపంచ కనెక్టివిటీపై వై-ఫై యొక్క ప్రగాఢ ప్రభావాన్ని, అలాగే ఆర్థిక వృద్ధి, సామాజిక చైతన్యం, విద్య, డిజిటల్ సమ్మిళితాన్ని నడిపించడంలో దాని కీలక పాత్రను ఈ రోజు నొక్కి చెబుతోంది. భారతదేశంలో, PM-WANI (ప్రధాన మంత్రి వై-ఫై యాక్సెస్ నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్) వంటి కార్యక్రమాలు, అందరికీ డిజిటల్ సమ్మిళితం అనే లక్ష్యానికి మద్దతునిస్తూ, పబ్లిక్ హాట్‌స్పాట్‌లను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారతదేశంలో 90 శాతానికి పైగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగం వై-ఫై నెట్‌వర్క్‌ల ద్వారానే జరుగుతున్నందున, ఇటీవల 6GHz బ్యాండ్‌ను డీలైసెన్సింగ్ చేయడం అనేది తదుపరి తరం వై-ఫై (6జు మరియు ఆపైన) యొక్క కొత్త శకాన్ని ఆవిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఇది వేగవంతమైన, మరింత విశ్వసనీయమైన హోమ్ వై-ఫైకి, భవనాలలో మెరుగైన డిజిటల్ కనెక్టివిటీ కవరేజీకి, స్మార్ట్ సిటీలు, స్మార్ట్ ఫ్యాక్టరీల వంటి పరిశ్రమలలో ప్రైవేట్ నెట్‌వర్క్‌ల రంగంలో ఆవిష్కరణలకు అవకాశాలకు దారితీస్తుంది. 2030 నాటికి 5 కోట్ల పబ్లిక్ వై-ఫై హాట్‌స్పాట్‌లను సాధించాలనేది లక్ష్యం. 2015లో కోల్‌కతా భారతదేశపు మొట్టమొదటి వై-ఫై సౌకర్యం గల మెట్రో నగరంగా గుర్తింపు పొందింది. అయితే, వాణిజ్యపరమైన పూర్తి వైర్‌లెస్ పబ్లిక్ యాక్సెస్ విషయంలో, వారసత్వ నగరమైన మైసూరు 2005లోనే ఈ ఘనతను సాధించింది. జనవరి 2017లో, ప్రభుత్వ నిధులతో 500 పబ్లిక్ వై-ఫై హాట్‌స్పాట్‌లతో కూడిన భారీ నెట్‌వర్క్‌ను ప్రారంభించిన మొట్టమొదటి భారతీయ నగరం ముంబై నిలిచింది. ఇంటర్నెట్ ఎప్పటినుంచో మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారిపోయింది. ఆఫీసులో ఆన్‌లైన్ పరిశోధన, వీడియో సమావేశాల నుండి వ్యక్తిగత సంభాషణలు, వినోదం వరకు-మన జీవితంలోని ఎన్నో రంగాలు ఆన్‌లైన్‌లో భాగమవుతున్నాయి. వై-ఫై (ఔఱ-ఖీఱ) పుణ్యమా అని, చాలా ఆధునిక క్లయింట్ పరికరాలతో ఇదంతా వైర్‌లెస్‌గా సాధ్యమవుతోంది. ప్రపంచ వై-ఫై దినోత్సవాన్ని పురస్కరించుకుని, మనం ఈ సాంకేతికత, దాని చరిత్ర మరియు భవిష్యత్తును నిశితంగా పరిశీలిద్దాం, ప్రశంసిద్దాం. డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుర్ర 9949700037.

# కరీంనగర్‌లో ఘనంగా శ్రీ మహాశక్తి

## దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

- **ఆధ్యాత్మిక శోభతో పులకించిన దేవాలయం**
- **దేవాలయం కోరికలు తీర్చే కేంద్రం కాదు.. ఓ ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం.**
- **ప్రతిరోజు సూర్య నమస్కారం చేయండి.. అంతా శుభం జరుగుతుంది..**
- **విడిపోతే పడిపోతాం... కలిసి ఉంటే బలంగా ఉంటాం..**
- **వార్షికోత్సవం సందర్భంగా జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వ్యాఖ్యలు..**



**కరీంనగర్:** కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవాలు, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు



కొలువుదీరిన దివ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం". అఖండ భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో ఈ దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వైభవంగా పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిగాయి. ఉదయం 4:30 గంటలకు జగద్గురువుల కరకమలాల ద్వారా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంతనాగేంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వ హించారు. ఉదయం 8:00 గంటలకు స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. లోక కళ్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించి, పూర్ణాహుతితో కార్యక్రమాన్ని సంపన్నం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు జగద్గురువుల దివ్యో పదేశం చేశారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఆ సందర్భంగా విద్యారణ భారతీయ స్వామి మాట్లాడుతూ "దేవాలయం అంటే కేవలం కోరికలు తీర్చుకునే కేంద్రం కాదు; అది ఒక గొప్ప ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం. ఇక్కడ లభించే ప్రశాంతతను మనం అనుభవంలోకి తెచ్చుకోవాలన్నారు. దైనందిన అలవాట్లులో మార్పు చేసుకోవాలన్నారు. "మనుషులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటానికి ప్రతి రోజూ సూర్య నమస్కారాలు ఆచరించాలని, దీనివల్ల మనకు అపారమైన శక్తి లభించడమే కాకుండా, అంతా శుభం జరుగుతుందన్నారు. "సమాజంలో మనం విడిపోతే పడిపోతాం.. అదే కలిసి ఉంటే బలంగా ఉంటాం. ఐక్య మత్యమే మహా బలం, ఇదే ధర్మ మార్గం" అన్నారు. మహిళలకు కూడా పై నినాదం వర్తిస్తుందన్నారు. ఎందుకంటే మహి ళలు తమ వెంట్రుకలను గట్టిగా అల్లుకొని ముడి వేసుకుంటే వెంట్రుకలు బలంగా ఉంటా యని, లేదు ఫ్యాషన్ కోసం విరబోసుకునే విధంగా చేస్తే జుట్టు రాలిపోయి బలహీన పడతారని స్వామీజీ సందర్భంగా అన్నారు. తలకు నూనెకి పెట్టుకోవడం ఎంతో ముఖ్య మన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నడవాలన్నా, వాహనాలు నడవాలన్నా ఆయిల్ ప్రాముఖ్యత ఎంత ఉందో, మనిషికి తలపై ఆయిల్ పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైందన్నారు. తలలో ఉండే మెదడు సరిగా పనిచేయాలన్న నూనె రాయడం తప్పనిసరి అన్నారు. ఈ వార్షి కోత్సవ కార్యక్రమంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

### ఒకే వంట నూనె కన్నా, వివిధ రకాల నూనెలను కలిపి వాడితే మంచిది

# కారణాలు చెబుతున్న నిపుణులు..



ఇటీవలి కాలంలో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో వంటనూనెల ఎంపిక విషయంలో కూడా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒకే రకమైన నూనెను ఉపయోగించడం కంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ వృక్షాధార నూనెలను కలిపి ఉపయోగించడం ద్వారా పోషక విలువలు, వంటలో పనితీరు, నూనె స్థిరత్వం మెరుగుపడే అవకాశం ఉంటుంది. ఈ విధానాన్నే వెజిటబుల్ ఆయిల్ బ్లెండింగ్ అని పిలుస్తారు. ఈ విధానాన్నే వెజిటబుల్ ఆయిల్ బ్లెండింగ్ అని పిలుస్తారువెజిటబుల్ ఆయిల్ బ్లెండింగ్ అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ వంటనూనెలను నిర్దిష్ట నిష్పత్తుల్లో కలపడం. రైస్ బ్రాన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, పామ్ ఆయిల్ వంటి నూనెలను సాధారణంగా ఈ విధంగా మిశ్రమాల రూపంలో ఉపయోగిస్తారు. ఒక్కో నూనెలో ఉండే ప్రత్యేక గుణాలను సమన్వయం చేసి మెరుగైన పోషక సమతుల్యతను అందించడమే ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యం.

# తిర్యాణి: ఆదివాసీ టైగర్ సేన మండల కమిటీ ఎన్నిక

**కుమురం భీం ఆసిఫాబాద్:** జిల్లాలోని తిర్యాణి మండల ఆదివాసీ టైగర్ సేన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక కిషన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంధోర్ ధర్ము ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఆదివాసి హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రావు పిలుపునిచ్చారు.

**నూతన కమిటీ సభ్యుల వివరాలు:**

1.మండల అధ్యక్షుడు: కోట్నాక గణపతి

2.ఉప అధ్యక్షులు: మడావి హనుమంతు, కోట్నాక భీంరావు

3.ప్రధాన కార్యదర్శి: జగ్గన జంగు

కార్యదర్శులు: మార్సుకోల లింగారావు, ఉయ్క కేశవ్ రావు

4.ప్రచార కార్యదర్శులు: ఆత్రం సంతోష్, ఆడ కిషన్

5.సంస్కృతి కార్యదర్శి: కుర్సింగ బర్లార్ష

6.కోశాధికారి: ఆత్రం నాగేష్

7.సహాయక కార్యదర్శి: రాయి సీడం గంగు

8.గౌరవ అధ్యక్షుడు: వేదమా తుకారాం ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆదివాసి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ

- **మైనింగ్‌కు ప్రజామోదం, ఉపాధి కల్పనతో పాటు పాఠశాల భవిష్యత్తుపై స్థానికుల ఆందోళన**
- **సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్న జేసీ**
- **ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం : జేసీ వెంకటేశ్వర్లు**



**నెల్లూరు (వార్తలు):** నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తుమ్మలతలుపూరు గ్రామంలో మైనింగ్ అనుమతుల ప్రక్రియకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు సానుకూలత వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన గంగోటి నాగేశ్వర రావుకు చెందిన మైనింగ్ అనుమతుల విషయమై నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, పర్యావరణ శాఖ అధికారి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, మైనింగ్ ఏర్పాటు వల్ల తమకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, యజమాని నాగేశ్వరరావు గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, మైకా మైనింగ్ నిర్వహణలో ఉన్నత పాఠశాల మూతపడకుండా అధికారులు చొరవ చూపాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్పందిస్తూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మైనింగ్ ప్రాంతంలో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం జేసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మైనింగ్ ఏర్పా టుకు గ్రామస్తుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని, ఈ విషయాన్ని నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సైదాపురం మండల తహసీల్దార్ సుభద్ర, మైనింగ్ యజమాని గంగోటి నాగేశ్వర రావు, సైదాపురం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, నాయకులు దిలీప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చక్కెరకు చెక్ పెట్టొద్దు..!



చికాగోలో ఇటీవల నిర్వహించిన ఎండోక్రైన్ సొసైటీ వార్షిక సమావేశంలో ఈ అధ్యయనం చర్చకు వచ్చింది. దీని ప్రకారం.. కొవ్వు తక్కువగా ఉండే ఆహారం నుంచి చక్కెరను పూర్తిగా తొలగించడం వల్ల పేగుల ఆరోగ్యం, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌తోపాటు జీవక్రియల పైనా ప్రతికూల ప్రభావం పడుతుందట. ఇందుకోసం ఎలుకలపై చేపట్టిన ప్రయోగాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయని పరిశోధకులు తెలిపారు. ఎలుకలను రెండు గ్రూపులుగా విభజించి.. కొన్నిటికి చక్కెర లేకుండా, మరికొన్నిటికి చక్కెరతో కూడిన ఆహారాన్ని అందించారు. 16 వారాల తర్వాత వాటి పేగుల ఆరోగ్యాన్ని పరీక్షించారు. అయితే, చక్కెరను పూర్తిగా పక్కన పెట్టేసిన ఎలుకల జీవక్రియల్లో కొన్ని ప్రతికూల మార్పులను గుర్తించారు. మితిమీరిన చక్కెర వినియోగం ఆరోగ్యానికి హానికరమే అయినప్పటికీ, కొన్ని రకాల చక్కెరలను పూర్తిగా తొలగించడం వల్ల ముఖ్యమైన జీవక్రియ ప్రక్రియలకు అంతరాయం కలగవచ్చని పరిశోధకులు చెప్పుకొచ్చారు. చక్కెరను పూర్తిగా పక్కన పెట్టేస్తే.. రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం, పేగులలోని సూక్ష్మజీవుల సమతుల్యత దెబ్బతినడం, పేగుల్లో వాపు/మంటతోపాటు ఫ్యాటీ లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. మన జీర్ణవ్యవస్థలో ట్రిలియన్ల కొద్దీ ఉండే బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, ఇతర సూక్ష్మజీవులు.. జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, జీవక్రియ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి.

### ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారులకు

# మంజూరు పత్రాల పంపిణీ

**నమస్తే న్యూస్ కె. సైదులు**

**నాగార్జునసాగర్ నియోజకవర్గం:** గౌరవ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా మార్చాలన్న దార్శనికతను నొక్కి చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు శాశ్వత గృహాలు అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రాధాన్యతా ప్రాతిపదికన అమలు చేస్తోందని ఆయన తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు



ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్, కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.





# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు.దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు. 2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.

# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!

ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్ఘానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ–మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2–0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్ఘానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో



జాయిన్ అయ్యాడు. "బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు" అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.

# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

## - జట్టులోకి రానున్న లెగ్ స్పిన్నర్ ప్రేమా రావత్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. 'ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 'ఈవెంట్ టెక్నికల్ కమిటీ' భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది.ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.' అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది.శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిథ్యం వహిస్తుంది.



# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఇషాన్ ఖాయం: గవాస్కర్

అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 125 పరుగులతో చెలరేగిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇషాన్‌కు అప్పుడే దక్షిణాఫ్రికా వీసా దొరికినట్లు అనిపిస్తోందని, అతడిని జట్టు నుంచి తప్పించడం అసాధ్యమని గవాస్కర్ జోస్యం చెప్పారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సైతం ఇషాన్ బ్యాటింగ్ శైలిని కొనియాడాడు.

టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ .. ఇటీవల దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా తరఫున కమ్‌బ్యాక్ ఇచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిపోయాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!

లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణమాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌ఛల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేడని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# ఐపీఎల్ 2027 షెడ్యూల్ లో మార్పు!




తీవ్రమైన ఎండలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పులు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. టోర్నీని రెండు వారాలు ముందే, అంటే మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని, అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌ల వల్ల రెండు నెలల విండోను విస్తరించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) షెడ్యూల్‌లో కీలక మార్పు చేయాలని భావిస్తోంది. 2027 సీజన్ నుంచి టోర్నమెంట్‌ను కాస్త ముందుగానే ప్రారంభించాలని యోచిస్తోంది. ఎండలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఆటగాళ్లు, అభిమానులు ఇబ్బంది పడటంతో పాటు.. మ్యాచ్ నిర్వహణ కూడా కష్టంగా మారుతోందని బీసీసీఐ భావిస్తోందట. అందుకే కాస్త ముందుగానే సీజన్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే మార్చి చివరి నుంచి మే చివరి వరకు ఉండే ఐపీఎల్ షెడ్యూల్ ఉంటుంది. ఐపీఎల్ 2026 షెడ్యూల్ సైతం.. మార్చి 28న మొదలై, మే 31 వరకు కొనసాగింది. దానిని ఇకపై మార్చి 10 నుంచి మే 15 మధ్యకు మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు సాగితే 2027 ఐపీఎల్ సీజన్.. మార్చి రెండో వారంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకకు ముందు కురిసే వర్షాల కారణంగా ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌లు ప్రభావితం అవుతున్నాయని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. "ఈ సంవత్సరం ఐపీఎల్ మార్చి 28న మొదలై మే 31 నాటికి ముగిసింది. అయితే, మే 15 తర్వాత టోర్నమెంట్ చివరి దశలో వర్షాలు పడే లేదా రుతుపవనాల సీజన్ మొదలయ్యే అవకాశం ఉందనే ఆందోళన ఉంది. మరోవైపు, తీవ్రమైన వేడి వాతావరణం ఆటగాళ్లకు గానీ, ప్రేక్షకులకు గానీ అనుకూలంగా ఉండదు. అందుకే టోర్నీని 2 వారాలు ముందే ప్రారంభించాలని బోర్డు భావిస్తోంది. దీనిపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో చర్చ జరుగుతోంది" అని బీసీసీఐ కార్యదర్శి తెలిపారు."ప్రస్తుతానికైతే ఐపీఎల్‌లో మ్యాచ్‌ల సంఖ్య పెంచడం అనేది సాధ్యం కాదు. 74 మ్యాచ్‌ల ఫార్మాట్‌ను విస్తరించే ప్రణాళికలు ఇప్పుడు లేదు. ఎందుకంటే వివిధ దేశాల నుంచి వచ్చే ఆటగాళ్లకు సంబంధించిన అనేక అంశాలను మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎంతో కష్టపడితేనే ఐపీఎల్ కోసం రెండు నెలల విండో దొరుకుతోంది. అంతకుమించి ఎక్కువ సమయం కేటాయించడం అనేది చాలా కష్టం. ఎందుకంటే ఇతర దేశాలు కూడా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. బట్టి, మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే విషయంపై ప్రస్తుతం ఎలాంటి చర్చా జరగట్లేదు" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బాలయ్య సినిమాలో కాజల్.. ఫస్ట్ లుక్ విడుదల




నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'చచీదీఖ111' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోందని టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. అంతేకాదు, ఈరోజు కాజల్ బర్త్‌డే సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.ఎప్పుడూ అల్ట్రా గ్లామరస్‌గా కనిపించే కాజల్.. ఈ పోస్టర్‌లో పక్కా డీసెంట్ అండ్ ఇంటెన్సివ్ లుక్‌లోకి మారిపోయింది. నీలిరంగు గళ్ళ చీర, కళ్లద్దాలు పెట్టుకుని, జుట్టు ముడివేసి ఒక పవర్‌ఫుల్ ప్రభుత్వ అధికారిణిలాగా లేదా ఒక సీరియస్ లాయర్ లాగా కనిపిస్తోంది. ఆమె వెనుక ఉన్న పాత రోజుల నాటి ఆఫీస్ సెటప్, టేబుల్‌పై ఉన్న ఫైళ్లు చూస్తుంటే.. బాలయ్య సినిమాలో కాజల్ క్యారెక్టర్‌కు చాలా వెయిట్ ఉందని అర్థమవుతోంది.

గతంలో బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో మనకు తెలిసిందే. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



# లవ్ గురూగా మారిన రాజమాత..

## రమ్యకృష్ణ హోస్ట్‌గా డేటింగ్ రియాలిటీ షో!

రాజమాత శివగామిగా పాన్ ఇండియా స్థాయిలో మెప్పించిన సీనియర్ నటి రమ్యకృష్ణ సరికొత్త అవతారంలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. లవ్ ఫెయిల్ అయిన వారి కోసం ఆమె 'లవ్ గురూ'గా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ 'బానిజే ఏషియా' సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న తమిళ డేటింగ్ రియాలిటీ షో 'సెకండ్ లవ్'కు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ షో త్వరలోనే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమ్ కానుంది.జీవితంలో ప్రేమ విఫలమై, బ్రేకప్ లేదా విడాకులతో బాధపడుతూ ఒంటరిగా ఉన్న 12 మంది సింగిల్స్ (యువతీ యువకులు) ఈ షోలో కంటెస్టెంట్లుగా పాల్గొంటారు. గత చేదు జ్ఞాపకాలను మర్చిపోయి, తమ జీవితంలో రెండోసారి ప్రేమను వెతుక్కునేందుకు ఈ షో వారికి ఒక వేదిక కానుంది. ఒకే విల్లాలో ఉండే ఈ కంటెస్టెంట్లు రకరకాల టాస్కులు, భావోద్వేగపూరితమైన చర్చల ద్వారా ఒకరినొకరు అర్థం చేసుకుంటారు. హోస్ట్‌గా రమ్యకృష్ణ ఈ 12 మంది కంటెస్టెంట్ల భావోద్వేగాలను పంచుకుంటూ వారు మళ్లీ మనసు విప్పి ప్రేమించడానికి ఒక మార్గదర్శిగా తోడుంటారు. షో ముగిసే సమయానికి వారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకుని సరికొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు.

ఈ షోకు సంబంధించిన అఫీషియల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో గాయపడిన గుండెకు రమ్యకృష్ణ ప్యాచ్-అప్ చేస్తూ కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులు, ముఖ్యంగా నేటి జెన్-జీ యూత్‌ను బాగా ఆకట్టుకుంటోంది. 'మరో అవకాశం.. మరో ప్రేమకథ' అనే క్యాప్షన్‌తో ఈ షోపై ఆసక్తిని పెంచేశారు.ఓ ఓటీటీలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇస్తూనే మరోవైపు సినిమాల్లోనూ రమ్యకృష్ణ బిజీగా ఉన్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన ఆమె నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'జైలర్' సీక్వెల్ 'జైలర్ 2'లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ క్రేజీ సీక్వెల్‌లో ఆమె తన పాపులర్ 'విజయ ముత్తువేల్ పాండియన్' పాత్రను మరోసారి పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఎస్.జె. సూర్య కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.

# నార్నే నితిన్ 5.. క్రేజీ పోస్టర్ లో ఎన్టీఆర్ కూడా




వరుస విజయాలతో టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో నార్నే నితిన్. ప్రతి సినిమాలోనూ తనదైన నటనతో యూత్ కు బాగా కనెక్ట్ అవుతున్నాడు. లేటెస్ట్ గా తన కెరీర్ లో 5వ ప్రాజెక్ట్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన కొత్త పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత వెంకట్ కే నారాయణ ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యశ్, మెగాస్టార్ లాంటి హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తున్న ఈ నిర్మాణ సంస్థ ఇప్పుడు నార్నే నితిన్ తో చేతులు కలపడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో జూనియర్ లాంటి సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.ర్శకుడు రాధాకృష్ణ రెడ్డి ఈ సినిమాను పూర్తి స్థాయి యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించబోతున్నాడు. సినిమా అనౌన్స్మెంట్ కోసం డిజైన్ చేసిన పోస్టర్ ఐడియా నిజంగా నెక్స్ట్ లెవెల్ లో ఉందని చెప్పాలి. రెగ్యులర్ గా వచ్చే ఫస్ట్ లుక్ ఫార్మాట్ కు పూర్తి భిన్నంగా ఒక ఇన్స్టాగ్రామ్ పోస్ట్ లాగా దీన్ని క్రియేట్ చేశారు. నీలిరంగు ఆకాశం బ్యాక్ డ్రాప్ లో కనిపిస్తున్న ఈ పోస్టర్ చూడగానే మంచి ఫ్రెష్ ఫీల్ ఇస్తుంది. ఆ పోస్టర్ లో హీరో నితిన్ క్యాజువల్ డ్రెస్ లో ఒక గోడ మీద కూర్చుని చాలా రిలాక్స్ గా కిందకు చూస్తున్నాడు. అతనికి ఎదురుగా ఎర్రటి డ్రెస్ లో ఉన్న ఒక అందమైన అమ్మాయి నిలబడి ఉంది. ఆమె కేవలం వెనక వైపు నుంచి మాత్రమే కనిపిస్తోంది. ఆమె తన చేత్తో ఇన్స్టాగ్రామ్ లోని హార్ట్ సింబల్ ను టచ్ చేస్తున్నట్లుగా పోస్టర్ ను డిజైన్ చేసిన తీరు భలేగా సెట్ అయింది.ఈ క్యూట్ పోస్టర్ చూస్తేనే ఇది పక్కా రొమాంటిక్ లవ్ స్టోరీ అని మనకు ఇట్టే అర్థమైపోతుంది. ఇక ఇందులో రాసిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా అట్రాక్ట్ చేస్తోంది. ఆకాశంలో ఉంటది మూను.. నువ్వే నా లైఫ్ కి క్వీను అంటూ రాసిన ఆ కొటేషన్ ఫన్నీగా ఉంది. దానికి తోడు వాడిన క్రేజీ హ్యాష్ ట్యాగ్స్ యూత్ కు కనెక్ట్ అవుతున్నాయి. ఇందులో కామెడీ, ఎమోషన్స్ గట్టిగానే ఉండబోతున్నాయని క్లారిటీ వచ్చేసింది. ఈ పోస్టర్ లో మేకర్స్ వాడిన మరో మాస్టర్ స్ట్రోక్ ఏంటంటే.. గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ఈ పోస్ట్ ను లైక్ చేసినట్లుగా అందులో చూపించారు. లైక్డ్ బై జూనియర్ ఎన్టీఆర్ అని అక్కడ ప్రింట్ చేయడం ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇస్తోంది. నార్నే నితిన్ కు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన ఈ ప్రాజెక్ట్ లో నటించే మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..

## 100 రోజుల్లో 2 సినిమాలు!



విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం.

దసరా బరిలో ఆదర్శ కుటుంబం: వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.సంక్రాంతి విందుగా 'వెంకీ - అనిల్' 5వ చిత్రం: 'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో గురువారమే ఘనంగా ప్రారంభమైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.



# మోనాల్! స్టైలిష్ కమ్‌బ్యాక్

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్-బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..ఆల్-బ్లాక్ డ్రెస్‌లో మోనాల్ మెరుపులు: తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటున్నారు ఫ్యాన్స్.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో 'జార్జ్ క్రిష్'



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్... డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ఇక ఈ నూతన చిత్రానికి సంబంధించిన ఆఫీస్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం బుధవారం జూబ్లీ హిల్స్‌లో ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్, -శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com